
నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

ఆదివారం
21-1-2024
పేజీలు 6

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

### ప్రారంభమైన వేల్పుల వీధి

## గౌరీ పరమేశ్వరుల మహోత్సవం



అనకాపల్లి, మేజర్ న్యూస్ :ఉత్తరాంధ్ర లోనే పేరుగాంచిన వేల్పుల వీధి గౌరీ పరమే శ్వరుల మహోత్సవం శనివారం తెల్లవారు జామున ప్రారంభమైంది. వేకువ జాము నుంచే అధిక సంఖ్యలో భక్తులు దర్శిం చుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనం తరం ప్రత్యేకంగా అలంకరించిన రథంపై గౌరీ పరమేశ్వ రులను నెలకొల్పారు. ఈ రథాన్ని 83వ వార్డు కార్పొరేటర్ జాజుల ప్రసన్న లక్ష్మి రమేష్ లు లాగి ప్రారంభించారు. జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన నెల వేషాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సువిశాలమైన మెయిన్ రోడ్డు పై ఏర్పాటుచేసిన జాతర ను వేలాది మంది ప్రజలు కుటుంబ సమేతంగా విచ్చేసి తిలకించారు. అలాగే మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన భారీ మందుగుండు హంగామా తో మిగతా 2లో

# నమ్మించి గొంతు కోసిన వైసీపీ

- జీవో నెంబర్ 3ను పునరుద్ధరణ
- జీవో నెంబర్ 3 రద్దుపై వైసీపీ సమాధానం చెప్పాలి
- అరకు కాఫీకి ప్రపంచ ఖ్యాతి తెచ్చింది టీడీపీయే
- టీడీపీ అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు
- వైసీపీ ఓటమి ఖాయం
- టీడీపీ జాతీయఅధ్యక్షుడు చంద్రబాబు నాయుడు.

2 లో



### గణతంత్ర దినోత్సవ వేడుకలకు

## పటిష్ట ఏర్పాట్లు

### అధికారులతో సమీక్షించిన జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్





**విశాఖపట్టణం, జనవరి 20, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు చేయాలని అధికారులందరూ సమన్వయంతో వ్యవహరించి పటిష్ట చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ పేర్కొన్నారు. ఆయా శాఖల పరిధిలో చేయాల్సిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మిగతా 2లో

## మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి

ఇచ్చిన హామీలను శతశాతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి
అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమము
అవినీతి, పక్షపాతము లేని పరిపాలన
అందుకే మళ్ళీ జగనన్నే ముఖ్యమంత్రి
: మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్



2 లో

### గ్రామీణాభివృద్ధి

## సీఎం జగన్ పాలనలోనే సాధ్యం

- అప్పలరాజుపురంలో గడప గడపకు కార్యక్రమం
- పలు రోడ్లు, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు ప్రారంభం
-వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం బూడి



2 లో

### సామాజిక న్యాయం ద్వారానే

## సమసమాజ స్థాపన

సీఎం జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఘనంగా అంబేద్కర్ విగ్రహ, స్మృతివనం ఆవిష్కరణ

27న సీఎం పాల్గొనే ఉత్తరాంధ్ర జిల్లాల సభను విజయవంతం చేయాలి

జిల్లా పరిషత్ చైర్మన్ , జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు



**విజయనగరం బ్యూరో, జనవరి 20, మేజర్‌న్యూస్ :** సామాజిక న్యాయం ద్వారానే సమా సమాజం స్థాపన జరుగుతుందని నమ్మిన వ్యక్తి సీఎం జగన్మోహన్ రెడ్డిని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు స్పష్టం చేశారు.శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న సామాజిక న్యాయాన్ని ప్రతిబింబించేలా విజయవాడ నడిబొడ్డున మిగతా 2లో

# మెగాస్టార్ ఆటో బయోగ్రఫీ బాధ్యత యండమూరికే..!

### ఆయన రచనలతోనే నేను మెగాస్టార్ -లోక్‌నాయక్ పురస్కార సభలో సుప్రీం హీరో చిరంజీవి

**విశాఖపట్నం, జనవరి 20, మేజర్‌న్యూస్ :**ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ నవలా రచనలే తనను ఈ స్థాయికి తీసుకొచ్చి మీ అందరి ముందూ మెగాస్టార్ చేసిందని ప్రముఖ హీరో పద్మశ్రీ మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ప్రముఖ రైటర్ అయిన ఆయన త్వరలో తన ఆటో బయగ్రఫీ కూడా రాస్తారని సుప్రీం హీరో చిరంజీవి అన్నారు. శనివారం రుషికొండ దరి ఏ1 హొటల్‌లో జరిగిన లోక్‌నాయక్ పురస్కార సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. లోక్‌నాయక్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ యార్లగడ్డ మిగతా 2లో





### ఈ అభిమానం కలకాలం ఉండేలా

## ఆశీర్వదించండి


ఘనంగా ఆడారి ఆనంద్ కుమార్ పుట్టినరోజు వేడుకలు



**విశాఖపట్నం, జనవరి 20, మేజర్‌న్యూస్ :** మీ అందరి ప్రజాభిమానం కలకాలం ఉండేలా నన్ను ఆశీర్వదించి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకునే విధంగా దీవించాలని పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. శనివారం సాయంత్రం పారిశ్రామిక ప్రాంతంలోని 7 వార్డులకు సంబంధించి వార్డ్ కార్పొరేటర్లు, అధ్యక్షులు, ఇన్చార్జిలు ఆధ్వర్యంలో 60 వ వార్డు శ్రీహరిపురం గాంధీ మార్కెట్ వద్ద 60వ వార్డ్ కార్పొరేటర్ పివి సురేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ పుట్టినరోజుమిగతా 2లో



## ట్రాఫిక్‌పై ఉద్యోగులకు అవగాహన



**పరవాడ జనవరి 20 మేజర్ న్యూస్:** రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు సరైన ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రయాణిస్తే రోడ్డు ప్రమాదాలనుమిగతా 2లో

## సముద్ర కాలుష్య కారకులపై చర్యలకు డిమాండ్

### బీజేపీ సాగర ఘోష పాదయాత్రలో ఎంపీ జీవీఎల్



**విశాఖపట్నం, జనవరి 20, మేజర్‌న్యూస్ :** గెడ్డల ద్వారా సముద్రం లో చేరుతున్న మురుగు నీరు, ఘన వ్యర్ధ పదార్థాలు, హానికర రసాయనాల వలన తీరానికి భారీ నష్టం జరుగుతుందని బీజేపీ ఎంపీ జీవీఎల్ నర్సింహారావు అన్నారు. శనివారం విశాఖ జిల్లా భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న 'సాగర ఘోష' కార్యక్రమంలో భాగంగా ఆయన పాదయాత్ర నిర్వహించారు. జాలరి ఎండాడ నుండి జీవీఎంసీ కార్యాలయం వం ˇకు పాదయాత్రగా వెళ్లి జీవీఎంసీ కమీషనర్ ను కలిసి వినతి పత్రం మిగతా 2లో

# నమ్మించి గొంతు కోసిన వైసీపీ



దుంబ్రిగుడ మేజర్ న్యూస్:- వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి గిరిజనులను నమ్మించి, వారి గొంతు కోసిందని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు విమర్శించారు. శనివారం అరకులో టీడీపీ చేపట్టిన రా కదలిరా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జీవో నెం. 3ను రద్దు చేసిన వైసిపి ప్రభుత్వం పునరుద్ధరణకు ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. దీనిపై వైసీపీ ప్రభుత్వ ముఖ్యమంత్రి జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తాను అధికారంలోకి వస్తే సుప్రీంకోర్టులో పోరాడి అయిన జీవో నెంబర్ 3ను పునరుద్ధరిస్తానని, దీని ద్వారా స్థానిక గిరిజన నిరుద్యోగ యువతకు వంద శాతం ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పారు. టిడిపి అధికారంలో కాఫీ పంటను ప్రోత్సహిస్తే వైసిపి గంజాయి పంట సాగుకు ప్రోత్సహిస్తుందనీ విమర్శించారు. దీనివల్ల గిరి యువత పెడదారినపడి నిర్వీర్యం అవుతున్నారని చెప్పారు. టిడిపి అధికారంలో కాఫీ పంటను ప్రోత్సహిస్తూ కాఫీ కు అంతర్జాతీయ స్థాయిలో పేరు రావడానికి కృషి చేసానన్నారు. గిరిజనులకు వ్యతిరేకంగా పనిచేసే వారి పొట్ట కొడుతుందన్నారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విధంగా ఉద్యోగాలు భక్తి చేస్తానని చెప్పిన వైసీపీ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను ప్రస్తుతం ప్రింటింగ్ ప్రెస్ లో ప్రింట్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి బటన్ నొక్కడం తప్ప గిరిజనులకు చేసిందేమీ లేదన్నారు. టిడిపి హయంలో గిరిజనుల కోసం పెట్టిన సంక్షేమ పథకాలను ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. దళిత గిరిజనుల ఉన్నత విద్యాభివృద్ధికి గతంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని విదేశీ విద్యకు ఆర్థిక సాయం అందించే పథకాలతోపాటు సివిల్ సర్వీసెస్, ఐఐటి వంటి ఉన్నత చదువుల కోసం శిక్షణ కల్పించడం కూడా జరిగిందన్నారు. అయితే వీటిని ప్రభుత్వం రద్దు చేసిందని చెప్పారు. మారుమూల గ్రామాల గిరిజన గర్భిణీ మహిళలు, అనారోగ్యాల గురైన వ్యాధిగ్రస్తులకు డోలి మూత కష్టాలు పడకుండా సౌకర్యాన్ని టిడిపి ప్రభుత్వం కల్పిస్తే వైసిపి ప్రభుత్వం వాటిని తొలగించే ప్రయత్నాలు చేస్తుందన్నారు. బాక్సైడ్ తవ్వకాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన వైసిపి లెటర్ రైట్ మైనింగ్ ముసుగులో బాక్సైట్ ను కూడా తవ్వి వారి సొంత సిమెంట్ కంపెనీ అయిన భారతి సిమెంట్ కంపెనీకి పంపిస్తున్నారని విమర్శించారు. గిరిజనులకు 45 ఏళ్లకే పింఛను ఇస్తానని చెప్పిన జగన్ అమలు చయడం చయకుండా గిరిజనులను మోసం చేస్తున్నారన్నారు. నిత్యవసర సరుకుల ధరలు పెరిగిపోవడంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు కొనుక్కోలేని పరిస్థితి ఏర్పడిందని, తాము అధికారంలోకొస్తే నిత్యవసర సరుకుల ధరలు ,పెట్రోల్ ,డీజిల్ ధరలను కూడా తగ్గించి సామాన్య ప్రజలకు అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాంతం ముప్పులకు గురవుతున్న ప్రభుత్వం ఆదుకోవడంలో నిర్లక్ష్యం చేస్తుందని, తాము అధికారంలోకి వస్తే పోలవరం ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేసి ఆ ప్రాంతాన్ని పూర్తిగా అభివృద్ధి చేస్తామని హామీనిచ్చారు. లెటర్ రైట్ మైనింగ్ లను తవ్వి మరో కేజీఎఫ్ త్రీగా వైసిపి తయారు చేసిందని విమర్శించారు. టిడిపి, జనసేన సూపర్ హిట్ అని, మరో 81 రోజుల్లో టిడిపి జనసేన పార్టీలు అధికారంలో వస్తాయని అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత 18 ఏళ్లు నుంచి 59 ఏళ్లు వరకు ఉన్న మహిళలకు ఏడాదికి రూ. 15వేలు చొప్పున చెల్లించడంతోపాటు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, చదువుకున్న పిల్లలకు ఇంట్లో ఎంతమంది ఉన్నా ఏడాదికి రూ 15వెలు చొప్పున చెల్లిస్తామన్నారు. బాబు భరోసా భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంతో ఏడాదికి నాలుగు లక్షలు ఉద్యోగాలు చొప్పున ఐదేళ్లకు 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామన్నారు. పేదరికం లేని సమాజం నా బాధ్యతని, తెలుగుజాతికి స్వర్ణ యుగం రావాలనేది నా ఆకాంక్ష అని చెప్పారు. 175 మంది సీట్లను మార్చిన వైసిపి ఓడిపోవడం ఖాయమన్నారు. అరకు, పాడేరు పార్వతిపురం, సాలూరు,రంపచోడవరం ఎమ్మెల్యేలు అధికారం చేపట్టి కోట్లాది రూపాయలు సంపాదించుకున్నారని విమర్శించారు. అంగన్వాడి కార్మికులు ఆందోళన చేపట్టి 40 రోజులు అవుతున్న వైసీపీకి కనికారం లేదని, మరో 81 రోజుల్లో తాము అధికారంలోకి వస్తే వారి సమస్యలన్నీ పూర్తిగా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి వ్యతిరేకంగా ఓటు వేసి టిడిపి పార్టీనీ మీరందరూ గెలిపించాలని పిలుపునిచ్చారు.

అరకు టీడీపీ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దున్నుదొర

టిడిపి అరకు అసెంబ్లీ నియోజకవర్గం స్థానానికి అభ్యర్థిగా సివేరి దోన్నుదొరను నియమించినట్లు అరకులో జరిగిన బహిరంగ సభ వేదికలో చంద్రబాబు ప్రకటించారు. ఆయనకు గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త గిరిజనులు పనిచేసే గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. సభ జరుగుతున్న సమయంలో సివేరి అబ్రహం కు సీటు కేటాయించాలని అబ్రహం అనుచర నాయకులు, కార్యకర్తలు అతని ఫోటోతో పాటు ఉన్న ఫ్లెక్సీలతో నినాదాలు చేశారు. దోన్ను దొరను ఎమ్మెల్యే అభ్యర్థికి ప్రకటించడంతో అబ్రహం వర్గ అనుచరులు సభ ముగిసిపోయిన తర్వాత దోన్ను దొర ఫ్లెక్సీలను చించివేశారు. అనంతరం వైసిపి కి చెందిన 15 మంది సర్పంచులు, ఇద్దరు ఎంపిటిసిలు టిడిపిలో చేరడంతో వారికి చంద్రబాబు నాయుడు ఆ పార్టీ కండువాలను కప్పి సాధారణంగా స్వాగతించారు. దీనికి ముందు చంద్రబాబు నాయుడుకి ఆ పార్టీ నాయకులు ఘనంగా గిరిజన సంప్రదాయమైన దింసా నృత్యంతో, గజమాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అధ్యక్షత వహించగా, కార్యక్రమంలో మాజీ మంత్రి మని కుమారి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, మాజీ ఎస్టి కమిషన్ సభ్యుడు సివేరి అబ్రహం, జనసేన పార్లమెంట్ అధ్యక్షులు గంగులయ్య ,నియోజకవర్గం ఇన్చార్జి చిరంజీవి, మాజీ ఫుడ్ కమిషన్ సభ్యుడు ఎల్బీ వెంకటరావు, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం ద్వారానే సమసమాజ స్థాపన

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచంలో ఎత్తయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించి స్మృతి వనం ఏర్పాటు చేసిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డి దన్నారు.పండగ వాతావరణంలో రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన జనసంద్రోహం మధ్య 206 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ ఘనంగా జరిగిందని ఈ కార్యక్రమానికి హాజరై దిగ్విజయం చేసిన ఉమ్మడి విజయనగరం జిల్లా ప్రజానీకానికి ధన్యవాదాలు తెలియజేస్తూమన్నారు..సీఎం జగన్ ఏర్పాటుచేసిన అంబేద్కర్ స్మృతి వనాన్ని ప్రజలందరూ సందర్శించి అంబేద్కర్ భావజాలాన్ని అలవర్చుకోవాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలతో రాష్ట్రంలో ఐదు ప్రాంతాల్లో సభలు ఏర్పాటు చేసి ఎన్నికల శంఖారావం పూరించడానికి సన్నద్ధమయ్యారన్నారు.మొదటిగా ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఈనెల 27వ తేదీన భారీ బహిరంగ సభ ద్వారా దిశ నిర్దేశం చేయనున్నారన్నారు. ఈ సభకు ఉత్తరాంధ్ర జిల్లాల్లో గల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు భారీగా హాజరవ్వాలని పిలుపునిచ్చారు.

## గౌరీ పరమేశ్వరుల మహోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు కేరింతలు కొడుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు వాకాడ బాబు, కార్యదర్శి మద్దాల నూకరాజు, ఉపాధ్యక్షులు ఎస్ నర్సింగరావు, సహాయ కార్యదర్శి పనస శ్రీకాంత్, కోశాధికారి వేల్పుల గణేష్, వీధి పెద్దలు దోమరతు రామారావు, ముత్తా ఈశ్వరరావు, గరికి వెంకట్రావు, నల్లల్ల దేవుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాన్ని దర్శించుకున్న ప్రముఖులు

ఆలయాన్ని కార్పొరేటర్ మందపాటి జానకిరామరాజు సునీత దంపతులు, మాజీ మంత్రులు దాడి వీరభద్రరావు, కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, పరుచూరి భాస్కరరావు, అధికారులు తదితరులు దర్శించుకున్నారు. పలచోట్ల సాంస్కృతిక కార్యక్రమాల కొరకు భారీ స్టేజీలు నిర్మించారు.

## సముద్ర కాలుష్య కారకులపై చర్యలకు డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

అందజేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ విశాఖకు విశిష్టత కలిగించి వన్నెతెచ్చిన సహజ వనరులు మన పొడవైన సాగర తీరమేనని, సాగరాన్ని విశాఖ వాసులు గంగాదేవిగా భావించి పూజలు సమర్పిస్తూ ఉంటారన్న సంగతి గుర్తు చేశారు. విశాఖ సాగర తీరం ప్రతి సంవత్సరం లక్షలాది దేశ విదేశీ పర్యటకులను ఆకర్షిస్తుందని, ఇటువంటి విశిష్టత , ప్రాముఖ్యత కలిగిన సాగర తీరం గెడ్డల ద్వారా పారుతున్న మురుగు నీరు, ఘన వ్యర్థాల వలన భయంకరమైన మురికి కూపంలా మారి ప్రజలకు, నగరానికి విచ్చేసే పర్యాటకులకు తీవ్ర అసౌకర్యాన్ని కలుగజేస్తుందని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల వలన సముద్ర జీవాలకు, మత్స్య సంపదకు, మత్స్యకారులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని, అదేవిధంగా తీర ప్రాంతాల్లో నివసిస్తూ సముద్రాన్ని జీవనాధారంగా చేసుకున్న మత్స్యకార ప్రజలు అనారోగ్యానికి గురవటమే కాక ఆర్థికంగా కూడా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారుల పడవలకు తరచూ వ్యర్థాలు అడ్డుపడి వాటి మరమ్మతులకు కారణమవుతున్నాయని తెలుపుతూ, గాజు పెంకులు, ఇనుప మేకులు వంటి వ్యర్థాలు మత్స్యకారులకు పర్యాటకులకు గాయాలు చేస్తున్నాయని అన్నారు. మత్స్యకారులు అనేక చర్మ వ్యాధులకు కూడా గురవుతున్నారని, నియంత్రణ లేకుండా గెడ్డల ద్వారా సముద్రంలోకి చేరుతున్న మురుగు నీరు, ప్లాస్టిక్, థర్మాకోల్, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, పాత బట్టలు, రసాయనాలు వగైరా వ్యర్థాలను తక్షణమే నిలిపివేయక పోతే ప్రజల ఆరోగ్యం పైన, పర్యాటక రంగం పైన శాశ్వత ప్రభావం పడటమేకాక పర్యావరణ సమతుల్యానికి తీవ్ర విఘాతం కలుగుతుందన్నారు. ఇప్పటికే తీర ప్రాంతంలో ఉన్న అనేక స్మశాన వాటికల వలన పర్యాటక రంగానికి తీరని నష్టం జరుగుతుందని విమర్శించారు. బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ సముద్రతీరంలోకి నేరుగా మురుగునీరు ఇతర వ్యర్థాలను వదలరాదన్న నిబంధనలను ఉల్లంఘించడం వలన పర్యావరణానికి నష్టం జరుగుతుందన్నారు. తక్షణమే జీవీఎంసీ వారు మురుగునీరు మరియు ఘనవ్యర్థాలను నిరోధించే విధంగా మరియు స్మార్ట్ సిటీ నిబంధనలను అమలు చేయవలెనని మత్స్యకార సంక్షేమ సమితి మరియు విశాఖ భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని, అంతేకాకుండా ప్రజలకు కూడా సముద్ర కాలుష్యం పై తగు అవగాహన కలిగించి, ఆ తదుపరి కాలుష్యానికి కారణమైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ మరియు మత్స్యకార సంక్షేమ సమితి అభ్యర్థిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత రాజ్, మత్స్యకార సంక్షేమ సమితి నాయకులు ఉమ్మడి మహేష్, ముల్లయ్య, సత్తియ్య, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం ధనేశ్వర రావు,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ధోని నాగరాజు, తాతపూడి ప్రదీప్ కుమార్ మరియు అధిక సంఖ్యలో మత్స్యకారులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌పై ఉద్యోగులకు అవగాహన

(మొదటి పేజీ తరువాయి)

తగ్గించవచ్చని స్థానిక సీఐ ఎస్ బాల సూర్యరావు అన్నారు. శనివారం రాంకీ కమర్షియల్ హబ్ లో జరిగిన రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఫార్మా ఉద్యోగులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ భాల సూర్యరావు మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేస్తున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రయాణం చేస్తే ప్రయాణం సుఖవంతం అవుతుందని అన్నారు .డ్రైవింగ్ చేసే సమయంలో సెల్ఫోన్ మాట్లాడరాదని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం నేరమని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రయాణిస్తే ప్రమాద జరగకుండా చూడవచ్చని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరితో రోడ్డుపై ప్రయాణం చేసే సమయంలో ట్రాఫిక్ రూల్స్ పాటిస్తామని అంటూ ప్రతిజ్ఞ చేయించారు .ఈ కార్యక్రమంలో ఫార్మా డెవలపర్ రామ్ కి ఉద్యోగులు ఫార్మా కంపెనీల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఏయూ వీసీ ప్రసాదరెడ్డికి అభినందనలు

### - మాజీ కార్పొరేటర్ జగ్గు పిల్ల అప్పలరాజు




ఆరిలోవ , జనవరి 20, (మేజర్ న్యూస్ ) ఆంధ్రా యూనివర్సిటీ వీసీగా మరోసారి ప్రమాణస్వీకారం చేసిన ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డిని వైస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు ద్రోణంరాజు శ్రీవత్సవ, మాజీ కార్పొరేటర్, పదో వార్డు ఇంచార్జ్ జగ్గు పిల్ల అప్పలరాజు, వైజాగ్ బ్రాహ్మిన్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కావూరి చరణ్ కుమార్, కాళ్ళ సూర్యప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిశారు. సాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి

నరసన్నపేట జనవరి 20 (మేజర్ న్యూస్): రాష్ట్ర ప్రజలందరూ మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని, సంక్షేమాన్ని అభివృద్ధిని అందించిన జగనన్న నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి కాంక్షిస్తూ ఎదురు చూస్తున్నారని నరసన్నపేట క్లస్టర్ కోఆర్డినేటర్ల సమావేశంలో రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ అన్నారు. శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ హాజరైన ఈ సమావేశంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమానందించే లక్ష్యంతో ముందుకు సాగుతూ ఇచ్చిన హామీలను వందశాతం అమలు చేశారని, ఈ రాష్ట్రంలో ఏ మారుమూల ప్రాంతాలకు వెళ్లిన జగనన్న పాలనలో లబ్ధి పొందని వారు లేరని, అవినీతికి, పక్షపాతానికి తోవ లేకుండా పారదర్శకంగా మంచి పరిపాలన అందిస్తున్న సీఎం జగన్ ను ప్రతి కుటుంబీకులు వారి ఇంటిలోని కుటుంబ సభ్యులుగా భావిస్తున్నారని అందువల్లే ఈ రాష్ట్రానికి మళ్ళీ జగనన్న సీఎం అవుతారని కృష్ణ దాస్ అన్నారు. వైయస్సార్సీపి విజయానికి అందరూ కలిసికట్టుగా పనిచేసి ఎంపీ అభ్యర్థితో పాటు జిల్లాలో అన్ని నియోజకవర్గాల అభ్యర్థుల విజయానికి మన వంతు ప్రయత్నం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జోనల్ ఇన్చార్జ్ డాక్టర్ ధర్మాల కృష్ణ చైతన్య నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళీధర్, పోలాకి ఎంపీపీ ప్రతినిధి ముద్దాడ బైరాగి నాయుడు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, సర్పంచులు వైయస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సన్నాహక సమావేశం శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీసీ హాలులో ఆయన అధ్యక్షతన జరిగింది. వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలను విధిగా నిర్వర్తించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.వేడుకలు నిర్వహించే మైదానాన్ని సిద్ధం చేయాలని, పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని పోలీస్, జీవీఎంసీ అధికారులకు సూచించారు. ప్రోటోకాల్ బాధ్యతలు, సీటింగ్ ఎరేంజ్మెంట్సు చూసుకోవాలని ఆర్డీవోకు చెప్పారు. సాంస్కృతిక ప్రదర్శనలు గత ఏడాది మాదిరిగానే నిర్వహించాలని, ఈ ఏడాది మరిన్ని విభిన్నమైన తెలుగు పాటలను ఎంపిక చేయాలని డీఈవోకు సూచించారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని, ప్రత్యామ్నాయంగా జెనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తూ స్టాళ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఆయా శాఖల సాధించిన ప్రగతి నివేదికలను త్వరితగతిన పంపించాలని చెప్పారు. ఈ ఏడాదిలో జిల్లా సాధించిన ప్రగతి విశేషాలను తెలియపరుస్తూ శకటాలను ప్రదర్శించాలని, అందరూ సమన్వయం వహించుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.సమావేశంలో డీఆర్వో కె. మోహన్ కుమార్, ప్రత్యేక ఉప కలెక్టర్ అఖిల, సీపీవో శ్రీనివాసరావు, సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు వి. మణిరామ్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు, డీఈవో చంద్రకళ, సివిల్ సప్లై, ఐసీడీఎస్, జీవీఎంసీ, విద్యుత్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధి సీఎం జగన్ పాలనలోనే సాధ్యం

**-దేవరాపల్లి /చీడికాడ, జనవరి 20,మేజర్‌న్యూస్ :** గ్రామీణాభివృద్ధి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలోనే సాధ్యమవుతుందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు అన్నారు.మండలంలోని అప్పలరాజుపురం గ్రామంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సుమారు 724 గృహాలను సందర్శించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మంత్రి లబ్దిదారులకు సవివరంగా వివరించారు. గ్రామంలో 99 మంది లబ్ధిదారులకు జగనన్న గృహాలు మంజూరు కాగా జల్ జీవన్ మిషన్ ద్వారా రూ 1.72 కోట్లతో ఇంటికి కుళాయిలు ఏర్పాటులో భాగంగా 670 ఇళ్లకు కుళాయిలు ఏర్పాటు చేసి అదనపు నీటి అవసరాల నిమిత్తం 90 వేల లీటర్ల నీటి ట్యాంక్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు సంక్షేమ పథకాల ప్రత్యేక్ష , పరోక్ష ప్రజయోజనం ద్వారా గ్రామానికి రూ 24,58,43,885/- కోట్ల రూపాయల లబ్ది చేకూరిందని తెలిపారు. సుమారు నాలుగున్నర గంటలు గ్రామంతా నిర్విరామంగా కలియ తిరిగారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు. అవ్వలా చెంత కూర్చొని ముచ్చటించారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులకు తెలియజేసి పరిష్కరించారు.

**విగ్రహం ఆవిష్కరణ, నివాళి**

నూతన సచివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి భారీ విగ్రహాన్ని స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి ఆవిష్కరించిన అనంతరం భారతరత్న అంబేత్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళి అర్పించారు.

**అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు**

అప్పలరాజుపురం నుండి చీడికాడ వరకు రూ 1.70 కోట్ల రూపాయల పీఎంజీఎస్ వై నిధులతో నిర్మించిన తారు రోడ్డును,శ్రీ లలితాదేవి ఆలయం సింహద్వారం నుండి సంతబయలు వరకు రూ 50 లక్షల రూపాయల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన తారు రోడ్డును, గ్రామంలో రూ 43.60 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని , రూ 23.94 లక్షల రూపాయల వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని, రూ 20.80 లక్షల రూపాయల వ్యయంతో వైఎస్ఆర్ గ్రామీణ హాస్పటల్ (క్లినిక్ హెల్త్ సెంటర్)ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పిటిసి కురచా జయమ్మ, లాలం జానకి, పార్టీ అధ్యక్షులు రాజబాబు , యువజన విభాగం అధ్యక్షులు స్వామి నాయుడు. మండల, గ్రామస్థాయి నాయకులు, అధికారులు పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముడసర్లోవ పార్కు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

### కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ



ఆరిలోవ, జనవరి 20, (మేజర్ న్యూస్) :ముడసర్లోవ పార్కు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన రెండవ జోన్ పరిధిలోని ముడసర్లోవ పార్కును అధికారులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ ముడసర్లోవ పార్కు ఎంతో పురాతణమైనదని, ఆకర్షణీయమైన చెట్లకు ఆటంకం కలిగించకుండా దీనిని పునరాభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు తగిన విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రకృతికి సహజ సిద్ధంగా ఉండే విధంగా ఈ ముడసర్లోవ పార్కును సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలను రూపొందించి ప్రణాళికలకు అనుగుణంగా అంచెలంచెలుగా టెండరు ప్రక్రియ ద్వారా పార్కును అభివృద్ధి పరచాలని ఆదేశించారు. ముఖ్యంగా పార్కులో ఆకర్షణీయమైన మొక్కలతో గార్డెన్ లను ఏర్పాటు చేయడం, కెఫెటీరియా, వాటర్ ఫౌంటైన్స్, సైకిల్ ట్రాక్, వాకింగ్ ట్రాక్, హార్స్ రైడింగ్, విశ్రాంతి స్థలం, యోగ ఆవరణ, జిమ్, చిల్డ్రన్ ప్లే ఏరియా మొదలైన సకల సదుపాయాలతో రూపొందించి ప్రజలకు, సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే విధంగా పార్కు పునరాభివృద్ధి పనులు చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీరు శాంసన్ రాజును కమీషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి రెండవ జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి, పర్యవేక్షక ఇంజనీరు శాంసన్ రాజు, హార్టికల్చర్ అధికారి గాజిబాబు, కార్యనిర్వాహక ఇంజనీరు శాంతిరాజు, అసిస్టెంట్ ఇంజనీరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఆడుదం ఆంధ్ర పోటీలు

అనకాపల్లి రూరల్ ,జనవరి 20 మేజర్ న్యూస్ మండలంలో గల తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ గ్రౌండ్లో మండల స్థాయి ఆడదాం ఆంధ్ర క్రికెట్ ఫైనల్స్ లో మామిడిపాలెం- తుమ్మపాల జట్లు పాల్గొన్నాయి .ఈ జట్లలో తుమ్మపాల జట్టు విజయం సాధించి జిల్లాస్థాయి ఆడదాం ఆంధ్ర పోగ్రాం కి సెలెక్ట్ అయింది .సెలెక్ట్ అయిన జట్టును అభినందించి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించాలని రాష్ట్ర ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరు దిలీప్ కుమార్ , మరియు మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు ఆకాంక్షించారు.అలాగే వారి చేతుల మీదుగా గెలిచిన జట్టుకు క్రికెట్ కిట్టు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వద్దాది భారతిఅశోక్, పడాల గణపతి, కనుబుద్ది శంకర్, ఆర్టీసీ సత్యనారాయణ, ఎంపీడీవో కే నరసింహారావు, ఈవో పి ఆర్ డి ధర్మారావు, పిటి మాస్టర్లు ,వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

## ఈ అభిమానం కలకాలం ఉండేలా ఆశీర్వదించండి

(మొదటి పేజీ తరువాయి)

వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు వేడుకల్లో ఆయన కేక్ కట్ చేసి అందరికీ అభినందనలు తెలియజేశారు. మాట్లాడిన వక్తులందరూ ముక్తకంఠంతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మంచి సుగుణాలు ఉన్న వ్యక్తి ఎంతోమందికి విద్యా ,ఆరోగ్య, యువతకు ఉపాధి, క్రీడ సంబరాలు, మహిళా అక్క చెల్లెమ్మలకు దసరా, సంక్రాంతి, సంబరాలుతో కానుకలు, సొంత నిధులతో పేదలకు పెన్షన్లు, కులమతాలకతీతంగా ప్రతి పండగలో తన వంతుగా ఎన్నో కార్యక్రమాలను చేస్తున్న ఆపద్బాంధవుడు అయిన ఆడారి ఆనంద్ కుమార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో అందరు ఆశీస్సులతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ, భవిష్యత్తులో ఇలాంటి వ్యక్తిని చట్టసభల్లో శాసనసభకు ఎన్నుకొని మన ఋణం తీర్చుకోవాలని పాల్గొన నాయకులు అందరూ ముక్త కంఠంతో ఆడారి నాయకత్వాన్ని బలపరిచి, రాబోయే ఎన్నికల్లో మంచి మెజారిటీలతో గెలిపిస్తామని చెప్పారు. జన్మదిన సందర్భంగా పారిశ్రామిక ప్రాంత కార్పొరేటర్లు, నాయకులు అందరూ కలిసి ఇచ్చే గిఫ్ట్ ఇది అని తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో వైయస్ఆర్. టి యు సి జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్, స్థానిక కార్పొరేటర్ పివి సురేష్, జి వి ఎం సి స్టాండింగ్ కమిటీ సభ్యులు బల్ల లక్ష్మణరావు, కార్పొరేటర్లు గుండపు నాగేశ్వరరావు, గులివెందుల లావణ్య, కొణతాల సుధా, మార్కెట్ కమిటీ చైర్మన్ బి ఎస్ కృష్ణ (ఆల్ఫా), కన్వీనర్ మాజీ కార్పొరేటర్ పిల్ల కన్నబాబు, మండల క్లస్టర్ అధ్యక్షులు అందరాం ప్రసాద్, మాజీ కార్పొరేటర్ గల్లా శ్రీను, అధ్యక్షులు దాట...

## మెగాస్టార్ ఆటో బయోగ్రఫీ బాధ్యత యండమూరికే..!

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్మీప్రసాద్‌తో తనకెప్పటి నుంచో సాన్నిహిత్యం ఉందని గుర్తు చేశారు. 1980లలో అభిలాష నవలలో హీరో పేరు చిరంజీవి అని, అప్పట్లో తన తల్లి ఆ నవల పేరు ప్రస్తావిస్తూ కథ వివరించేదని చిరంజీవి చెప్పారు. కాకతాళీయంగా కొద్దిరోజుల తర్వాత తాను చెన్నైలో ఉన్నప్పుడు కేఎస్ రవికుమార్, ఇళయరాజా, కోదండరామిరెడ్డి తదితరులు అభిలాష నవల్నే సినిమా చేస్తున్నామని చెప్పగానే ఆశ్చర్యం వేసిందన్నారు.

**ఆ బీచ్ లో డ్యాన్సులు గుర్తొచ్చాయి..!**

తాను విశాఖలోని హోటల్‌లో శనివారం జిమ్ చేస్తుండగా నిర్వాహకులు యూరేకా సకామికా వంటి పాటలు వేశారని, అప్పట్లో తాను అదే బీచ్‌రోడ్డులో డ్యాన్సులు వేశానని అవన్నీ ఇప్పుడు గుర్తొచ్చాయని చిరంజీవి పేర్కొన్నారు. విశాఖలో అవార్డుల ఫంక్షన్ ఉందని చెప్పగానే తన భార్య సురేఖ డెనిమ్ జీన్స్ ప్యాంటులు సర్దుతోందని, అయితే ఇది తెలుగు భాషాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమం కాబట్టి పంచె, కండువా పెట్టాలని చెప్పగా ఆమె నవ్విందన్నారు. అయితే పంచె కట్టుకున్నా అదెక్కడ ఊడిపోద్దోనన్న భయంతో ఉన్నానని నవ్వుకున్నారు. ఎన్‌టీఆర్, ఏఎన్ఆర్ తనకు రెండు కళ్లు అని, ఈ రోజు వారి చిత్ర పటాల ఎదురుగా కూర్చున్నానంటే అది వారి దయేనన్నారు. ఏఎన్నార్, ఎన్‌టీఆర్‌లతో నటించిన సమయంలో జరిగిన కొన్ని సంఘటనల్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. శ్రమిస్తే ఎవరైనా పైకి రావచ్చని, ఉన్న డబ్బుతో స్థలాలు కొంటే అవే ఉపయోగపడతాయని స్వర్గీయ ఎన్‌టీఆర్ చెప్పారని, నిజంగానే తాను కొనుగోలు చేసిన స్థలాలు తన సినిమాలకు కూడా పెట్టుబడిగా మారాయన్నారు. ఏఎన్ఆర్ తన బలహీనతల్నే బలంగా చేసుకుని నటించేవారని, అవన్నీ ఆయనకు అప్పట్లో ఏఎన్ఆర్ ఫ్యాషన్‌గా నిలిచిపోయే సన్నివేశాలయ్యాయని తెలిపారు. అనంతరం పురస్కారాలందుకున్న వారితో తనుకున్న అనుబంధం గుర్తు చేస్తూ వారిని చిరంజీవి అభినందించారు.

## ఢిల్లీ రిపబ్లిక్ డే పరేడ్ కు ఎంపికైన బొబ్బిలి వాసి



బొబ్బిలి జనవరి 20 (మేజర్ న్యూస్):ఈ నెల 26 ను జరగనున్న రిపబ్లిక్ డే పరేడ్ కు బొబ్బిలి వాసి ఎంపికవవడం పట్ల పట్టణ వాసులు, కుటుంబ వాసులు హర్షం వ్యక్తం చేశారు.కోరుకొండ సైనిక్ స్కూల్ లో 9 వ తరగతి చదువుతున్నాడు.నా మూడు సంవత్సరాల తర్వాత సైనిక్ స్కూల్ నుంచి ఎన్సిసి నేవీ బెస్ట్ కాండిడేటెడ్గా కల్చరల్ సింగింగ్ బస్ స్టాండర్డ్ గా ఢిల్లీ రిపబ్లిక్ డే పేరాడికి సెలెక్ట్ అవ్వడం జరిగిందని విద్యార్థి కన్నూరు రెనీత్ శ్రీవత్సవ యోగానంద నాయుడు తెలిపారు. బొబ్బిలి కి చెందిన కన్నూరు శ్రీనివాసరావు కన్నూరు అపర్ణ లో కుమారుడు అని తెలిపారు.

## ఈనెల 22న అయోధ్య
# రామయ్య ప్రచార బైకు ర్యాలీ

**చోడవరం, జనవరి 20, మేజర్‌న్యూస్ :** అయోధ్య నగరంలో బాల రా ముడు ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా ఈనెల 22 న అయోధ్య రామయ్య ప్రచార ర్యాలీ నిర్వహించనున్నట్లు రాయపు రాజుపేట గ్రామ సర్పంచ్ బొడ్డేడ రామునాయుడు శనివారం తెలిపారు. సోమవారం ఉదయం ఏడు గం టలకు రాయపు రాజుపేట గ్రామంలో శ్రీరామ నామ భజనలు, సంకీర్తనలతో బయ లుదేరి సీమనాపల్లి, నరసాపురం ,దుడ్డుపాలెం, గంధవరం, వెంకన్నపాలెం, అంబేరుపురం, గోవాడ, భోగాపురం, గజపతినగరం, జుత్తాడ గ్రామం చేరుకొని ర్యాలీ ముగుస్తుందని, ర్యాలీ లో ప్రతి గ్రామంలోని రామాలయానికి ఫోటో పంపిణీ చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

## ఆడారి ఆనంద్ కుమార్‌కు
## విశాఖ డైరీడైరెక్టర్ పవన్ కుమార్ అభినందనలు



చోడవరం, జనవరి 20, మేజర్ న్యూస్ - విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ కు విశాఖ డైరీ డైరెక్టర్ దాడి పవన్ కుమార్, ఆయన సోదరుడు దాడి సంతోష్ శనివారం అభినందనలు తెలిపారు. డైరీ చైర్మన్ ఆనంద్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## విశ్వకర్మ యోజన
## పధకాన్ని వినియోగించుకోవాలి



విజయనగరం టౌన్ జనవరి 20(మేజర్ న్యూస్):నరేంద్ర మోడీ కరోనా నేపథ్యంలో బీసీలందరూ ఆర్థికంగా ఇబ్బంది పడ్డారని భావించి ఒక ఉన్న స్థాయి కమిటీ వేసి విశ్వాకర్మ యోజన అనే పథకాన్ని తీసుకొని వచ్చారని ఈ పథకంలో భాగంగా ప్రతి ఒక్కరికి లక్ష నుంచి 5 లక్షల వరకు కేవలం ఐదు శాతం వడ్డీతో రుణాలు ఇస్తారు జిల్లా అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గోలగా న రమేష్ యాదవ్ తెలిపారు.ప్రతీ రోజు ఉదయం 7 నుంచి 10 వరకు యాదవ వీధి , దాసన్నపేట , ఎదురుగాకరెంట్ ఆఫీస్ గొలగాన రమేష్ యాదవ్ ఇంటి వద్దవిశ్వకర్మ యోజన పథకంలో భాగంగా లబ్ధిదారులకు దగ్గరుండి ఆన్లైన్ చేయడం జరుగుతుందనీ బీసీలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు
## రాష్ట్రపతి, గవర్నర్‌కు ఆహ్వానమేది?
### ప్రశ్నించిన డి.హెచ్.పి.ఎస్ ప్రధాన కార్యదర్శి రేగేటి



విజయనగరం టౌన్ జనవరి 20,మేజర్‌న్యూస్:విజయవాడ నగర నడిబొడ్డున భారీ ఎత్తున ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ను పిలవకపోవ టంపై దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగేటి సంతోష్ మండి పడ్డారు. ఈ సంధ్భంగా స్థానిక అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన పత్రిక ప్రతినిధుల సమావేశంలో సంఘం అధ్యక్షుడు గోకా రమేష్ బాబు తో కలిసి ఆయన మాట్లాడుతు దేశ ప్రథమ పౌరురాలి హోదాలో ఉన్న గిరి జన బిడ్డతో విగ్రహావిష్కరణ చేయించి ఉంటే బాగుండేదని, విగ్రహావిష్కర ణకు వచ్చిన పలువురు దళిత సోదరులు పెదవి విరిచారనీ, ఇక విజయవా డలో అంబేద్కర్ స్మృతి వనం చెంతనే రాజ్ భ వన్ ఉంటుందనీ, గవర్నర్ ని కూడా ఈ కార్యక్రమానికి ఆహ్వానించకపోవడాన్ని రమేష్ బాబు, సంతోష్ తప్పు పట్టారు. పూర్తిగా వైసీపీ రాజకీయ కార్యక్రమంగా దీనిని నిర్వహించారని రమేష్ బాబు, సంతోష్ విమర్శిస్తు, రానున్న ఎన్నికలలో వై ఎస్ ఆర్ ప్రభుత్వనికి దళితులు, గిరిజనులు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ అంబద్కర్ అశోక్, పొడుగు రామకృష్ణ, బొద్దన శ్రీను, అయినాడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## శాశ్వతం గాచిన బరపోల మాంబజాతర రద్దు

**గరుగుబిల్లి, జనవరి20,మేజర్‌న్యూస్:** మరుపెంట గ్రామము లో నిర్వహిస్తున్న చినశంబర పోలమాంబ జాతరను నిర్వ హించేందుకు పరిస్థితులు అను కూలంగా లేకపోవడంతో ఇకపై శాశ్వతంగా విరమించుకోవాల ని గ్రామస్తులు అందరూ ఏకగ్రీ వంగా నిర్ణయించడం జరి గిందని మండలపరిషత్ అధ్య క్షులు ఉరిటి రామారావు,గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉరిటి నిర్మలలు వెల్లడించారు. ఈమేర కు శనివారం ఎంపీపీ రామా రావుతోపాటు సర్పంచ్ నిర్మల మాట్లాడారు. మక్కువ మండ లం శంబర గ్రామంలో పోల మాంబ జాతర నిర్వహించిన తేదీలలో మరుపెంటగ్రామంలో చినశంబరపోలమాంబ జాతర ప్రతిసంవత్సరం నిర్వ హించ డం జరుగుతూ ఉండేదన్నారు. అయితే కరోనా వచ్చినప్పటి నుంచి చినశంబర పోలమాంబ జాత రను నిర్వహించలేద న్నారు.అయితే ప్రస్తుతం గ్రామంలో పరిస్థితుల్లోపండు గను నిర్వహించేందుకు పరిస్థి తులు అనుకూలంగా లేకపో వడంతో పండుగను ఇకపై విరమించుకోవాలని గ్రామస్తు లు యావన్మంది నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఎంపీపీ రామారావు,సర్పం చ్ నిర్మలలు పేర్కొన్నారు.ఈవిష యమును భక్తులు గమనించా లని కోరారు.అదేవిధముగా ఈవిషయంను మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కు తెలియజే యడం జరిగిందన్నారు

# అంగన్వాడీల న్యాయమైన పోరాటంలో మేము సైతం
## ఎఐటియుసి, సిఐటియు కార్మిక, ప్రజా సంఘాల మానవహారంలో నేతలు

విజయనగరం టౌన్ జనవరి 20(మేజర్ న్యూస్): అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం 40 రోజుల సమ్మె చేస్తున్న ఉలుకు పలుకులేకుండా జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఎఐటియుసి, సిఐటియు విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శులు బుగత అశోక్, కాకి సురేష్ లు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి లు చేస్తూన్న న్యాయమైన పోరాటానికి మద్దతుగా శనివారం ఉదయం విజయనగరం ఆర్టీసి కాంప్లెక్స్ దగ్గర ఎఐటియుసి, సిఐటియు కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బుగత అశోక్, కాకి సురేష్ లు మీడియాలో మాట్లాడుతూ ఒక లక్షా ఆరు వేల మంది అంగన్వాడీ టీచర్లను,



ఆయాలను దుర్మార్గమైన చట్టాలతో బెదిరిస్తూ తమ అధికారులతో బ్లాక్మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి తాటాకు చప్పుళ్ళు చేస్తూ కార్మికవర్గాన్ని భయపెట్టలేరని హెచ్చరించారు. జగన్ మహిళలు అందరినీ అక్కా చెల్లెలుగా సంబోధిస్తూ అంగన్వాడీల పట్ల ఇంత క్రూరంగా వ్యవహరించడం తగదన్నారు. అభయహస్తం, అమ్మఒడి పేర్లతో వేల కోట్ల రూపాయలు అక్క చెల్లెమ్మలకు ఇస్తూ ఆదుకుంటున్నానని చెబుతున్న జగన్ రాష్ట్రంలోని ఒక లక్ష ఆరు వేల మంది అంగన్వాడీ మహిళలకు 40 రోజులైనా ఎంత వేతనం పెంచుతున్నారో చెప్పక పోవడం జగన్ మహిళల పట్ల చూపిస్తున్నది సవతి తల్లి ప్రేమ అని తేటతెల్ల మవుతోందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బేషజాలకు పోకుండా అంగన్వాడీలు కోరుతున్న న్యాయమైన కోరికలు నెరవేర్చే ఆలోచన చేయకపోతే ఎఐటియుసి, సిఐటియు తో పాటు కలిసి వచ్చే మిగతా కార్మిక, ప్రజా సంఘాల ను కలుపుకొని ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఎస్ రంగరాజు, నాయకులు ఏ.రా ములు, బూర వాసు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డి శంకర్రావు నాయకులు జగన్, బి.రమణ, పి.రమణమ్మ, రామ్మోహన్, రాము, పావనిపాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం పతనం తప్పదు
## - కె.కోటపాడులో అంగన్వాడీల రాస్తారోకో

దేవరాపల్లి / కె కోటపాడు, జనవరి 20 (మేజర్ న్యూస్) : సమస్యల సాధన కోసం అంగన్వాడీలు సమ్మె 40వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కె.కోటపాడు దేవరాపల్లి మండలాలకు చెందిన వందలాది మంది అంగన్వాడీలు కె.కోటపాడులో భారీ ర్యాలీ,రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్బంగా ప్రాజెక్టు అధ్యక్షరాలు భవానీ, కోమాలి, అమ్మాజీ, సాయి తదితరులు మాట్లాడారు.40 రోజులుగా సమ్మె చేస్తున్నా,రాష్ట్రంలో అనేక మంది గుండె పోటుతో మరణించిన ప్రభుత్వానికి కనికరం లేదని రానున్న రోజుల్లో ప్రభుత్వ పతనం తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రతి అక్కచేల్లేమ్మలకు న్యాయం చేస్తానని, తెలంగాణా అంగన్వాడీ ఉద్యోగులు కన్నా వెయ్యిరూపాయలు వేతనం, పెంచుతామని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నమ్మించి మోసం చేసి అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించిందన్నారు. ప్రభుత్వం చర్చలకు పిలిచి సలహదార్లు చేత చర్చలు జరిపించి లక్షలాది మంది, అంగన్వాడీలను హేలన చేశారని ఆరోపించారు. రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న,



రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గండినాయన్ బాబు, బి.టి దోర,యర్రాదేముడు, సిపిఐ నాయకులు కాసుబాబు.దేముళ్ళు.గాడి ప్రసాద్ మద్దతు పలికారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి



### జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి
### రహదారి భద్రతా మాసోత్సవాలు ప్రారంభం

విజయనగరంబ్యూరో జనవరి 20 :(మేజర్ న్యూస్) ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను శనివారం ప్రారంభించారు. దీనికి సంబంధించిన గోడ పత్రికలను, కరపత్రాలను తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖల ఆదేశాల మేరకు జనవరి 20 నుంచి ఫిబ్రవరి 19 వరకు రహదార భద్రతా మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. రహదారి భద్రతా నియమాల పట్ల విస్తృత అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను కొంతవరకు నివారించవచ్చునని సూచించారు. దీనిఓ భాగంగా వివిధ వర్గాల వారికి, యువతకు ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా ఉప రవాణాశాఖ కమిషనర్ జి.ఆర్.రవీంద్రనాథ్ మాట్లాడుతూ, మాసోత్సవాల షెడ్యూల్‌ను వివరించారు. ప్రతీఏటా దేశంలో సుమారు నాలుగున్నర లక్షల రోడ్డు ప్రమాదాలు, లక్షా, 50వేల రహదారి మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు. ఇవి దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయని చెప్పారు. అలాగే ఎంతోమంది కుటుంబ యజమానులు, యువకులు అర్థాంతరంగా మరణిస్తుండటం వల్ల ఆయా కుటుంబాలు రోడ్డున పడటమే కాకుండా, వారికి తీరని శోకాన్ని మిగులుస్తున్నాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో ప్రతీఏటా రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహించి, అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఎవి రమణ, యు.దుర్గాప్రసాద్, కె.రవిశంకర్ ప్రసాద్, సహాయ మోటార్ ఇన్‌స్పెక్టర్లు వి.శ్రావ్య, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# దర్శక రచయిత జె.కె.భారవికి వేటూరి పురస్కారం

పాయకరావుపేట జనవరి 20 మేజర్‌న్యూస్: వేటూరి సాహితీ పీఠం,శ్రీ ప్రకాష్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వేటూరి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 29వ తేదీన ప్రముఖ తెలుగు సినీ రచయిత,దర్శకుడు,పాటల రచయిత జె.కె.భారవి కి వేటూరి పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నట్లు వేటూరి సాహితీ పీఠం వ్యవస్థాపక కార్యదర్శి కలగ రామజోగేశ్వర శర్మ తెలిపారు.ఇప్పటి వరకూ 12 మంది సినీ,సాహితీ



రంగ ప్రముఖులకు వేటూరి పురస్కారాలను గత పన్నెండు సంవత్సరాలుగా ప్రధానం చేశారు.త్రయోదశ 13 వ వేటూరి పురస్కారాన్ని ప్రముఖ తెలుగు సినీ రచయిత, దర్శకుడు,పాటల రచయిత జె.కె.భారవి కి ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.ఈ వేటూరి సాహితీ పీఠానికి శాశ్వత గౌరవ అధ్యక్షులుగా తనికెళ్ల భరణి, వ్యవస్థాపక అధ్యక్షులుగా చక్కా సూర్యనారాయణ, అధ్యక్షులుగా సి.హెచ్. వి.కె నరసింహారావు వ్యవహరిస్తున్నారు.త్రయోదశ 13 వ వేటూరి పురస్కారాన్ని ఈ నెల 29 న తుని పట్టణంలో గల చిట్టూరి మెట్రో నందు నిర్వహిస్తున్నట్లు శ్రీ ప్రకాష్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు సిహెచ్.విజయ్ ప్రకాష్ తెలిపారు.

# అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి
### మద్దతుగామండలకేంద్రంలో
### సిఐటియుఆధ్వర్యంలో రాస్తారోకో

కొత్తవలస : అంగన్వాడీల న్యాయ మైన పోరాటానికి మద్దతుగా మండలకేంద్రంలో శనివారం సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లాడివిజన్ నాయకులు గాడి అప్పారావు మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన సమస్యల పరి ష్కారంకొరకు గత 40రోజు లుగా సమ్మె నిర్వహిస్తున్నా ప్రభుత్వం కనీసం స్పందించ కపోవడంపట్ల ఆందోళనవ్యక్తం చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన మొండివైఖరి విడనాడాలని,అంగన్వాడీల జీతాలు పెంచాలని ఇతర సమస్యలు పరిష్కారం చేయా లని డిమాండ్ చేశారు.అంగ న్వాడీలపై నిర్బంధాన్ని ఆపాల ని డిమాండ్ చేశారు,లేనియె డల ఈప్రభుత్వంకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చ రించారు.ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు వియ్యంపేట ప్రాజెక్ట్ అధ్యక్షులు తులసి సెక్టార్ లీడర్ శేషు రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులు అష్టకష్టాలు



లావేరు జనవరి 20 మేజర్ న్యూస్ స్థానిక మండలంలో సుమారుగా మొక్కజొన్న 150 యాక్టర్లు రైతులు పంటలు పండిస్తున్నారు ఈ పంటలకు బోరు నీరు మాత్రమే ఆధారంతో పండిస్తున్నారు కరెంటు కొరత ఉండడంతో మొక్కజొన్న రైతులు ఇబ్బందులు గురవుతున్నారు పంట పండాలంటే నీరు ఎక్కువ శాతం కలవాలి లేకపోతే ఎండిపోయి మొక్కజొన్న రైతులు నష్టపోతారు విద్యుత్ అధికారులు రైతులను దృష్టిలో పెట్టుకొని కరెంటు కొరత లేకుండా అందివ్వాలని కోరుతున్నారు పండిన పంట అష్ట కష్టాలతో ఇంటి తెచ్చినప్పటికీ దానికి మార్కెట్ మద్దతు ధర సరిగ్గా ఉండడం లేదు దీనిపై కూడా ప్రభుత్వం రైతులని ఆదుకోవాలని పలు రైతులు వ్యక్తం చేస్తున్నారు

# విజయవాడ సభ సూపర్ సక్సెస్!




ఆనందపురం, జనవరి 20 మేజర్ న్యూస్: విజయవాడలో శుక్రవారం నిర్వహించిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ మరియు సభ చాలా విజయవంతంగా జరిగిందని భీమిలి డివిజన్ ఎస్సీ ఎస్టీ కమిటీ మెంబర్ దుమ్మెద అప్పలసూరి ఆనందం వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఆనందపురంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్వీయ పర్యవేక్షణలో కార్యక్రమం సజావుగా సాగిందన్నారు. సభాస్థలి దగ్గర నాయకులు కార్యకర్తలు చాలా క్రమశిక్షణతో ఉండి అంబేద్కర్ విగ్రహావిష్కరణను కన్నుల పండుగగా తిలకించారు అన్నారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం చాలా బాగుంది అన్నారు. మండలంలోని ప్రతి సచివాలయం నుండి వచ్చిన తమ పార్టీ క్రియాశీలక నాయకులకు అప్పల సూరి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు తారువలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

దేవరాపల్లి, జనవరి 20 (మేజర్ న్యూస్) : మండలంలోని తారువ గ్రామంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్, పలు అభివృద్ధి పనులను ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ప్రారంభించనున్నట్లు వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసిపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# 22న నామ కీర్తనలు

విజయనగరం టౌన్, జనవరి 20, మేజర్‌న్యూస్ :విజయనగరం పట్టణంలో స్థానిక కుసుమంచి ఫౌండేషన్ వ్యవస్థా పకర్త కుసుమంచి సుబ్బారావు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ఈనెల జనవరి 22 సోమవారం అయోధ్యలో రామాలయ ప్రారంభం , శ్రీ శ్రీరామ చంద్రుని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుం దన్నారు. ఈనేపథ్యంలో ఆ రోజు సోమవారం ఉదయం సుముహూర్తానికి ముందుగా 11 గంటల నుండి 1:00 వరకూ మన ప్రాంతంలో గల రామాలయాలలో ఆ పుణ్య పురుషుని ఆరాధన ఉత్సవాలు, నామ సంకీర్తనలు, భజనలు చేస్తూ ఆ శ్రీరామ చంద్రుని కృపా కటాక్షాలు పొందుదామన్నారు.ఈ సందర్భంగా ఇమంది సుధీర్ మాట్లాడుతూ శ్రీ భవ్య దివ్య రామ తీర్థ ట్రస్ట్ వారి సూచనలు మేరకు ఆరోజు సోమవారంప్రతీ ఒక్కరం మన ఇంటి బయట ఇంటిలోపల దీపాలు వెలిగించి మరో దీపావళి పండుగలా జరుపుకుందాం ఆ అయోధ్య శ్రీ రామ చంద్రుని సేవలో పాల్గొందాం... మన రామ భక్తిని చాటుదాం అని అన్నారు.. ఈ కార్యక్రమంలో మూల అప్పారావు దొరా, గిరిబాబు, గొలగాన రమేష్ యాదవ్, చిన్ని ప్రభాకర్, గువ్వల చరణ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గాపురంలో ఘనంగా
## కె.ఏ.నాయుడు జన్మదిన వేడుకలు



గంట్యాడ, జనవరి 20,మేజర్‌న్యూస్ :మాజీ శాసనసభ్యులు గజపతినగరం ఇంచార్జ్ డాక్టర్ శ్రీ కొండపల్లి అప్పలనాయుడు పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొండపల్లి భాస్కరరావు ఆధ్వర్యంలో జగ్గాపురం గ్రామంలోపుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేపించి గజమాలతో జగ్గాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సత్కరించారు

## అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి
### మద్దతుగా మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో




గరుగుబిల్లి,జనవరి20,మేజర్ న్యూస్: అంగన్వాడీల న్యాయ మైన పోరాటానికి మద్దతుగా మండలకేంద్రంలో శనివారం సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లాకార్యదర్శిబివిరమణ మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన సమస్యల పరి ష్కారంకొరకు గత 40రోజు లుగా సమ్మె నిర్వహిస్తున్నా ప్రభుత్వం కనీసం స్పందించ కపోవడంపట్ల ఆందోళనవ్యక్తం చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన మొండివైఖరి విడనాడాలని,అంగన్వాడీల జీతాలు పెంచాలని ఇతర సమస్యలు పరిష్కారం చేయా లని డిమాండ్ చేశారు.అంగ న్వాడీలపై నిర్బంధాన్ని ఆపాల ని డిమాండ్ చేశారు,లేనియె డల ఈప్రభుత్వంకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చ రించారు.ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంక టనాయుడు,మోటార్ వర్కర్ యూనియన్ నాయ కులు బాబూరావు,అంగన్వాడి యూనియన్ నాయకులు సావిత్రి,గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాకదలిరా కార్యక్రమానికి
# తరలి వెళ్లిన తెలుగుతమ్ముళ్లు
### అరకులోజరిగేకార్యక్రమానికి
### టిడిపికన్వీనర్ మధుఆధ్వ ర్యంలోతరలివెళ్లినశ్రేణులు



గరుగుబిల్లి,జనవరి20,మేజర్ న్యూస్: ప్రభుత్వం అనుసరి స్తున్న ప్రజావ్యతిరేక విధానా లపై శనివారం అరకులో తెలు గుదేశంపార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రా...కదిలిరా... బహిరంగ సభకు మండలం నుంచి తెలుగుదేశం పార్టీ నాయ కులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.రా...కదలిరా... నినాదంతో తెలుగుదేశం పార్టీ జాతీయఅధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరకులో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు.ఈమేరకు రా...కదలి రా...బహిరంగ సభకు మండలంనుండి తెలుగు దేశంపార్టీ నాయకులు అంబటి తవిటినాయుడు(రాంబాబు), పెద్దింటి పూర్ణచంద్రరావు,పెద్దిం టి నాగేశ్వరరావు,బోను మధు సూదనరావు,బోను ధనుంజ యరావు,తదితర నాయకులు తరలి వెళ్లారు.అదేవిధంగా వచ్చే సార్వత్రికఎన్నికల సమ రంలో ఉమ్మడి విజయనగరం, పార్వతీపురంమన్యం జిల్లాలో ని శాసనసభ నియోజక వర్గాల ను కైవసం చేసుకోవాలన్న గట్టి పట్టుదలతో వున్నారు.ఈనేప థ్యంలో తెలుగుదేశంపార్టీ ఆధ్వ ర్యంలో పలుకార్యక్రమాలను నిర్వహిస్తున్నారు

## పంచాయతీల అభివృద్ధికి
# అందరి సహకారం అవసరం
### ఎంపీడీవో పైడితల్లి

గరుగుబిల్లి,జనవరి20,మేజర్ న్యూస్: గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు తయారీ విజయవంతంగా పూర్తికావా లంటే అందరి భాగస్వామ్యం అవసరమని మండల పరిషత్ అభివృద్ధిఅధికారిని జి పైడిత ల్లి అన్నారు.మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గ్రామాభివృద్ధి ప్రణాళికలు తయారీపై శనివారం 2024- 2025 సంబంధించి తదితరు లతో సమావేశం నిర్వహించా రు.ఈసందర్భంగాఎంపిడివో మాట్లాడుతూ గ్రామపంచాయి తీల అభివృద్ధికి ఖచ్చితమైన ప్రణాళికలు అవసరమని ఈసందర్భంగా పేర్కొన్నారు. వాటిని తయారీచేసేందుకు అందరి భాగస్వామ్యం అవసరం ఎంతైనాఉందన్నా రు.ముందస్తు ప్రణాళికలతో అభివృద్ధి పనులు చేయ వచ్చని తెలిపారు.ప్రస్తుతం నిర్వహిస్తున్న శిక్షణనుసద్విని యోగం చేసుకోవాలని కోరారు. పంచాయతీల అభివృద్ధికి ఇటువంటి శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పా రు.గరుగుబిల్లి గ్రామపంచాయ తీ సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి మాట్లాడుతూ ప్రతిగ్రామంలో ఉన్నసమస్యలపై ముందస్తుగా చర్చించడం ద్వారా ఒక ఖచ్చి తమైన ప్రణాళిక రూపొందించ రూపొందించుకోవడానికి అవకా శం ఉంటుం దన్నారు.ఈకార్యక్ర మంలో కార్యాలయ ఏఓనాలి అర్జునరావు,ఈవోపీఆర్డీ ఎల్ గోపాలరావు,గొట్టివలసగ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి భాస్కరరావు,

# సామాన్యుడు శాసనసభ్యుడైతే ప్రజల సమస్యలకు పరిష్కారం

## గురండి దేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో మామిడి గోవిందరావు



**కొత్తూరు, జనవరి 20, మేజర్‌న్యూస్:** సామాన్యమైన వ్యక్తిని ప్రజలు శాసన సభ్యుని గా ఎన్నుకొంటే ప్రజా సమస్యలకు పరిష్కారమౌతాయని పాతపట్నం దేశం నాయకులు, ప్రముఖ సామాజిక వేత్త మామిడి గోవిందరావు అన్నారు. కొత్తూరు మండలం గురండి గ్రామంలో టిడిపి నాయకులు బోర ధనుంజయ, పతివాడ రమేష్ ,మరియు జనసేన నాయకులు దొంపాక జయరాజ్, అదపాక అశోక్ ల ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలసి ఆత్మీయ కలయిక సభని ఏర్పాటు చేశారు.ముఖ్య అతిధి గా హాజరైన వలస, వారసత్వ రాజకీయాలతో పాతపట్నం నియోజక వర్గం అభివృద్ధి వెనుక బడిపోయిందని అన్నారు. వారసత్వ రాజకీయాలలో స్వార్ధం తప్ప అభివృద్ధి ఉండదన్నారు. సామాన్యుడ్ని శాసనసభ్యులు గా ప్రజలు ఎన్నుకొంటే సమస్యల పై ప్రజలు ఎమ్మెల్యేని నిలదీసి ప్రశ్నించవచ్చునని అన్నారు.అనంతరం ఇంటింటి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకొని దేశం పార్టీ అధికారం లోనికి వచ్చే విధంగా కృషి చేయాలని గ్రామస్తులను మామిడి విజ్ఞప్తి చేశారు. గ్రామస్తులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టకి తీసుకొని వస్తే వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రజా సేవకుడైన యం జి ఆర్ తో మా ప్రయాణమని, ఆయనకు దేశం అభ్యర్థిగా నిలిస్తే మామిడి గెలుపు నాకు కృషి చేస్తామని గ్రామస్తులు వెల్లడించారు.దేశం, మరియు జనసేన నేతలు ముంజేటి వెంకటరమణ, నడిమింటి బుడ్డు, వినోద్, అనిల్ బర్ల లక్ష్మణరావు, గులివిందల కూర్మయ్య, బూరాడ చిన్నారావు, సిరిమి శ్రీరాములు, గవర తిరుపతి రావు, బోర శ్రీరాములు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఎద్దు దాసునాయుడు, అరుఓలు దసరదరావు, పిండి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటోని ఢీకొన్న కారు ఏడుగురికి తీవ్ర గాయాలు



**నరసన్నపేట, జనవరి 20, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నుండి జాతీయ రహదారి పైకి చేరే ప్రదేశంలో స్థానిక హెచ్.పీ గ్యాస్ గోడౌన్ సమీపంలో జాతీయ రహదారి16 పై శ్రీకాకుళం వైపు ప్రయాణికులతో వెళుతున్న ఆటోను వెనుక నుండి వేగవంతంగా వచ్చిన కారు ఢీకొనడంతో ఆటో జాతీయ రహదారిపై మూడు పల్టీలు కొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురికి, ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరిని శ్రీకాకుళం రిమ్స్కు, ఐదుగురును నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో బంటుమిల్లి చిన్నమ్మలు, గడ్డి నిరోష, కోరాడ విజయలక్ష్మి, ఆటో డ్రైవ ర్ శ్యామల గురజాన కృష్ణవేణి చికిత్స పొందుతున్నారు. రిమ్స్ కు తరలిం చిన పరి స్థితి తెలియవలసి ఉంది. ప్రమాద సంఘటన జరిగిన వెంటనే జాతీయ రహదారి పోలీసులు చేరుకొని అంబులెన్స్ ద్వారా వీరిని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదా నికి కారకులైన కారు డ్రైవర్ కారు ఆపకుండా ముందుకు సాగడంతో స్థానికుల కారును వెంబడించి దేవాది గ్రామంలో కారును అదుపులోకి తీసుకున్నారు. నరసన్నపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## గౌతు శిరీష ఆధ్వర్యంలో బహడపల్లి లో రచ్చబండ



**పలాస, జనవరి 20, మేజర్‌న్యూస్:** మందస మండలం బహాడపల్లి పంచాయతీ బహడపల్లి గ్రామం లో బాబు సూరిటీ భవిష్యత్ గ్యారెంటీ లో భాగంగా రచ్చ బండ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు పలాస నియోజకవర్గ ఇంచార్జీ గౌతు శిరీష ఈ సందర్భంగా గ్రామం లోని కొన్ని వైఎస్సార్సీపీ కుటుంబాలని తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు మాట్లాడుతూ ఈ కక్ష పూరిత ప్రభుత్వాన్ని తరిమి తరిమి కొట్టి వచే ఎలక్షన్ లో తెలుగదేశం ప్రభుత్వం వచ్చేలా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు నాయుడు, భావన దుర్యోధన, లాబ్బ రుద్రయ్య, దాసరి తాతారావు, సాలిన మాధవరావు, ముడిమించి నవీన్, తమరియా భాస్కరరావు, బమ్మిడి కర్రయ్య, సాలీన జనకీరావు, సార సత్యనారాయణ, సార సోమేశ్వరరావు, సాలిన వెంకట్రావు, కోట నీలకంఠం మరియు గ్రామ మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత నియమాలు పాటించాలి

**- రహదారి భద్రతా మాసోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ ఎం.నవీన్**

**- జనవరి 20 నుండి ఫిబ్రవరి 19 వరకు**



**శ్రీకాకుళం, జనవరి 20, మేజర్‌న్యూస్:** రహదారి పై డ్రైవింగ్ చేసే ప్రతీ ఒక్కరూ రహదారి భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఎం.నవీన్ అన్నారు. జనవరి 20వ తేది నుండి ఫిబ్రవరి 19వ తేదీ వరకు జిల్లాలో అనేక చోట్ల రోడ్డు భద్రతపై వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ ఛాంబర్ లో రహదారి భద్రతా మాసోత్సవాల పై శనివారం గోడ పత్రికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ క్షేమమే మీ కుటుంబానికి రక్షణ అని అన్నారు. 16 సంవత్సరాలు కన్న తక్కువ వయస్సు గలవారు వాహనం నడుపుట చట్టరీత్యా నేరమన్నారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, సీట్ బెల్ట్ ధరించాలని, చరవాణిలో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగంతో నడపటం మంచిదికాదని ఆయన పేర్కొన్నారు. వివిధ స్కూళ్లలో విద్యార్థులకు, కాలేజీలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై సలహాలు, సూచనలు ఇవ్వడంతోపాటు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. వివిధ రంగాల్లో పనిచేస్తున్న డ్రైవర్లకు సలహాలు ఇవ్వడంతో పాటు కంటి పరీక్షలు కూడా చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప రవాణా కమిషనర్, రవాణా శాఖ అధికారి ఎస్ ఎల్ వి ఎం దేవి, పరిపాలన అధికారి ఎన్ఆర్ఎం రాజు, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ పి వి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## గౌతు శిరీషను సన్మానించిన జనసేన కార్యకర్తలు

**పలాస, జనవరి 20, మేజర్‌న్యూస్:** పలాస మండలం లోద్దబద్ర పంచాయితీ పరిశార ప్రాంతం లో ఉన్న సుమారు 40మంది జనసైనికలు మార్యాద పూర్వకంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష పార్టీ కార్యాలయంలో కలసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు జనసేన కార్యకర్తలు మాట్లాడుతూ అందరం కలిసి కార్యక్రమాలు విజయవంతం చేయాలని.సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను పట్టించుకోవద్దని గౌతు శిరిష తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని గంగారాం, కిల్లి బాలక్రిష్ణ, కేదర్, నెయ్యిల వసంత, అనిల్, దిలీప్, చలపతి, వసంత జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లే పల్లెకు తెలుగు దేశం



**పలాస, జనవరి 20, మేజర్‌న్యూస్:** పలాస మండలం రంగోయి గ్రామంలో పల్లేపల్లె తెలుగుదేశం కు అనే కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలాస ఇంచార్జీ గౌతు శిరిష నిర్వహించారు.కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు తటస్థంగా ఉన్న కార్యకర్తలు, ఓటర్లు, వైసిపి అసంతృప్తి నాయకులు టిడిపి లోకి చేరాలంటే వారిని కలిపికొని వెళ్ళాలని. రాబోయే ఎన్నికల్లో అందరం కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కొంతమంది కార్యకర్తలు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మా బూతు నుంచి అధిక మెజారిటీ వచ్చేలా పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిరికట్ల విఠల్ రావు, బమ్మిడి సంతోష్, తమ్మినేని గంగారాం, వంకల కూర్మారావు, కమలమ్మ,మున్న, సార జోగారావు, బి.రాజు, పి పాపారావు, మల్లేన శ్రీను, బి లోకనాధం, గొరకల దాసు, బి డిల్లేశ్వరరావు, దువ్వాడ హర్ష తదితరులు పాల్గొన్నారు.

## కులగణన పేరుతో ప్రత్యర్థుల గుర్తింపు

**: గొండు శంకర్**



**శ్రీకాకుళం, జనవరి 20, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేపట్టడా న్ని స్వాగతిస్తున్నాం బీసీ లు, య స్సీ ల ఉపకులాల యొక్క వివరాలు తెలుసు కోవడం మంచిపరిణా మం అయినప్పటికీ కులగణన పేరుతో ప్రజలలో వివక్షత లేపేందుకు, ఇదో స్ట్రాటజీ గా ప్రభుత్వం ఉపయోగిస్తుందని, కులాలు గణన చేయలే తప్ప ఇతర వివరాలు ఎందుకని శ్రీకాకుళం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గొండు శంకర్ అన్నారు. ఈ కులగనణ పేరుతో ప్రత్యర్థు లను లను గుర్తించి, దెబ్బ కొట్టాలని దురుద్దేశం తో ఎన్నికల ముందు ఇటువంటివి చేస్తున్నార నీ, అన్నారు. కుల గణన లో కేవలం కులాలు తెలుసుకోవాలి తప్ప, వారికి ఇల్లు ఉన్నాయా, గ్యాస్ ఉందా పశువులు ఉన్నాయా గొర్రెల మేకలు ఉన్నాయా, ఆదాయం ఎంత, యంత భూమివుంది ఈ సమాచారం అంతా వారికి ఎందుకని, ఆయన ప్రశ్నించారు. నాలుగున్నర సంవత్సరాలలో లేనిది, ఎన్నికల ముందు వాలంటీర్లతో ఈ రాజకీయ మతలబు ఏమిటని, ఎన్ని జిమ్మిక్కులు చేసినా, ప్రజలు తెలుసుకున్నారని,, ఏ కులానికి న్యాయం చేయలేదని గతంలో ఇటువంటి సమాచారం సేకరించి లక్షల పింఛన్లు సంక్షేమ పథకాలు ఆపే పరిస్థితి తీసుకువచ్చారని, ఇంకా ప్రజల మరువక ముందే, ఇటువంటి గణన లు చేపట్టడమువలన మరల ఎటువంటి పన్నులు విధించబోతున్నారని ప్రజలు భయాందోళనలు మరియు గందరగోళానికి గురిఅవుతున్నారని ఇప్పటికైనా ఇటువంటి తప్పుడు ఆలోచన ప్రభుత్వం మానుకోవాలనీ, కులగనను సక్రమమైన రీతిలో చేపట్టాలని గొండు శంకర్ సూచించారు అన్నారు.

## అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు రాస్తారోకో

**అర గంట పాటు వాహనదారులు నరకాయతన**



**కొత్తూరు, జనవరి 20, మేజర్‌న్యూస్:** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వారికి మద్దత్తు గా శనివారం సిఐటియు మండల కేం ద్రమైన కొత్తూరు నాలుగు రోడ్లు కూడలిలో సుమారు ముప్పై నిముషాలు పాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్బంగా సిటు నేత సిర్ల ప్రసాద్ మాట్లా డుతూ గత 40రోజులు నుండి నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ఆవలంభిస్తూ ఎస్మా ప్రయోగించి అంగన్వాడీ సమస్యలు పరిష్కరించ కుండా అణచివేయాలన్న నియంతృత్వ ధోరణిలు విడనాడాలని ఆయన అన్నారు. అంగన్వాడీ ల సమ్మె ప్రజలు సహకారం ఇవ్వాలని ఆయన అన్నారు. సిటు రాస్తారోకో సందర్భంగా నాలుగు రోడ్లు జంక్షన్‌లో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడడం వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష



**బాడంగి, జనవరి 26, మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాడంగిలో 2024-2025 విద్యా సంవత్సరంలో ఆరోతరగతిలో ప్రవేశాలకోసం శనివారం నిర్వహించిన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని మొత్తం 287 మంది విద్యార్థులకు గాను 241 మంది హాజరయ్యా రని చీఫ్ సూపరెండెంట్ దత్తి సత్యన్నారాయణ మరియు సెంటర్ లెవెల్ అబ్జర్వర్ ఎల్ బాపు జవహర్ బాపూ తెలిపారు.

## నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందజేసిన కృష్ణ చైతన్య



**నరసన్నపేట, జనవరి 20, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో వంశధార నగర్ శివారులోని నిరుపేద సంచార కుటుంబాలకు నెల రోజులకు సరిపడ నిత్యవసర ఆహార సరుకులు, నూతన వస్త్రములు పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్ నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ బుర్లల్లి శంకర్, పిఏసిఎస్ అధ్యక్షులు పొన్నాన దాలినాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పోట్నూరు సాయిప్రసాద్, పెద్దిరెడ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన పలువురు వైసీపీ సర్పంచులు



**సారవకోట/నరసన్నపేట, జనవరి 20, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గ పరిధిలోని సారవకోట మండలం కేలవలస సర్పంచ్ చిన్నల సింహాచలం, మదనపురం వైసీపీ నాయకులు మాజీ సర్పంచ్ కొనారి సింహాచలం-రేయమ్మ దంపతులు 300 కుటుంబాలు వారికీ పార్టీ కండువ వేసి ఆహ్వానించిన ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు మాజీ శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి. తెలుగుదేశం పిలుస్తుంది రా...కదలిరా.. జయహో బీసీ కార్యక్రమంలో ఎంపీ రామ్మోహన్ నాయుడు, మాజీ శాసన సభ్యులు రమణమూర్తి లకు సారవకోట మండల బీసీ నాయకులకు భారీ బైకు ర్యాలీతో ఘనస్వాగతం ఫలికిన రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ మండల నాయకులు, అనంతరం అద్దపనస, కేలవలస, జమాచక్రం,మదనాపురం, వాంద్రాయి, కొమ్ముసారియపల్లి, చిన్న గుజ్జువడ, అన్నుపురం, వోభ మీదుగా పెద్ద లంబ గ్రామం చేరుకొని ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని వైసీపీ పార్టీని వీడి టీడీపీ పార్టీలో చేరిన సుమారు 300 పైగా కుటుంబాలకు పార్టీ కండువా వేసి పార్టీలోనికి ఆహ్వానిచడం జరిగింది అనంతరం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, సీనియర్ నాయకులు సాదు చిన్నికృష్ణము నాయుడు, పోద్దిన రత్నాల నాయుడు, పట్ట ఉమామహేశ్వర్ రావు, క్లస్టర్ ఇంచార్జ్ సురవరపు తిరు పతి రావు, ప్రధాన కార్యదర్శి ఇసై నాగరాజు, ఉపాధ్యక్షులు చల్ల ఆనంద్, సర్పంచ్ తాడేల బీమారావు, తెలుగుయువత అధ్యక్షులు దువ్వారి జయరాం, పిల్ల నంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## దాసన్న సహకారంతో పేటలో సిసి రోడ్లు

**- మేజర్ పంచాయతీ సర్పంచ్ బుర్లల్లి శంకర్**



**నరసన్నపేట, జనవరి 20, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ లచుమన్నపేటలో సీసీ రోడ్ పనులు ప్రారంభించిన మేజర్ పంచాయతీ సర్పంచ్ బుర్లల్లి శంకర్. మేజర్ పంచాయతీ పరిధిలో సిసి రోడ్ల నిర్మాణ పనులను పెద్ద ఎత్తున చేపట్టామని జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సీనియర్ శాసన సభ్యులు ధర్మాన కృష్ణదాస్ సహకారంతో ఈ పనులు నిర్వహిస్తున్నామని సర్పం చ్ శంకర్ తెలియజేశారు. గతంలో నిర్లక్ష్యానికి గురికాబడ్డ లచ్చుమన్నపేట సీసీ రహదారి పనులను 7 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్నామని, స్థానిక ప్రజలు యువనాయకులు ధర్మాన కృష్ణచైతన్య దృష్టికి ఈ రోడ్డు సమస్యను తీసుకురాగా తక్షణమే స్పందించి పరిసరాలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరిం చాలని ఆదేశించగా నేడు సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించమని సర్పంచ్ శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వైశ్యరాజు కేశవరాజు ,వార్డ్ సభ్యులు నేతింటి సింహాచలం ,కార్యకర్తలు వైశ్యరాజు సత్యానంద్ రాజు,ఎం. శివ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతో గ్రామల అభిరుద్ది సాధ్యం

**- మాజీ శాసన సభ్యులు**

**- ఇంచార్జ్ బగ్గు రమణమూర్తి**

**సారవకోట, జనవరి 20, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం లో బాబు స్యూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగ బూడితి గ్రామం విచ్చేశి ఇంటి -ఇంటికి ప్రచారం నిర్వహిస్తు బాబు టీడీపీ -జనసేన ఉమ్మడి పార్టీలు ప్రవేశ పెట్టిన మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్, మహశక్తి, యువగలం,ఇంటి -ఇంటికి కొళాయి, బీసీలకు రక్షణ చట్టం, అన్నదాత, పూర్ టూ రిచ్ పధకాలను ప్రజలు వివరించిన మాజీ శాసన సభ్యులు బగ్గు రమణమూర్తిమరియు మండల నాయకులు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి ఇసై నాగరాజు ,సర్పంచ్ పొన్నాన శంకర్ రావు ఎంపీటీసీ మెండ మురళీకృష్ణ మాజీ సర్పంచ్ సారవకోట రామారావు,కొల్లం అప్పారావు , పొదిలాపు వేణుగోపాల్ రావు ,నిక్కు జనార్ధన్ గొల్లంగి మోహనరావు గారు,బోర ధనుజయ్ తెలుగు యువత సభ్యులు పిల్ల నందకిషోర్ మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కులగణన సర్వే భవిష్యత్ దిక్సూచి

**- మేజర్ పంచాయితీ సర్పంచ్ బుర్లల్లి శంకర్**



**నరసన్నపేట, జనవరి 20, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని పురుషోత్తం నగర్,రాజీవ్ నగర్, సంతపేటలో జరుగుతున్న కుల గణ సర్వే మేజర్ పంచాయితీ సర్పంచ్ బుర్లల్లి శంకర్ పరిశీలించారు. 19వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరుగుతున్న సర్వేలో ప్రతి ఇంటికి వాలంటీర్లు సచివాల సిబ్బంది వచ్చి కులగణ సర్వే నిర్వహిస్తారని, అందరూ సర్వేలో పాల్గొని వివరాలు పొందుపరచుకోవాలని భవిష్యత్తు అవసరాలకు ఈ సర్వే దిక్సూచి లాంటిదని సర్పంచ్ అన్నారు. సర్వే సిబ్బంది అడిగిన అన్ని వివరాలను తెలియజేసి సిబ్బందికి సహకరించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## చంద్రబాబుతోనే గ్రామాభివృద్ధి

**మాజీ శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, జనవరి 20, మేజర్‌న్యూస్:** గ్రామాల అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమని అభివృద్ధి సంక్షేమాన్ని ముందుకు తీసుకోపోగల ఏకైక నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని మాజీ ఎమ్మెల్యే నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బగ్గు రమణమూర్తి అన్నారు. బాబు స్యూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో బుడితి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తు టీడీపీ -జనసేన ఉమ్మడి పార్టీలు ప్రవేశ పెట్టిన మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్, మహాశక్తి, యువగలం,ఇంటి -ఇంటికి కొళాయి, బీసీలకు రక్షణ చట్టం, అన్నదాత, పూర్ టూ రిచ్ పథకాలను ప్రజలు వివరించిన మాజీ శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి, మండల నాయకులు ఈకార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఇసై నాగరాజు ,సర్పంచ్ పొన్నాన శంకర్ రావు, ఎంపీటీసీ మెండ మురళీకృష్ణ, మాజీ సర్పంచ్ సారవకోట రామారావు, కొల్లం అప్పారావు, పొదిలాపు వేణుగోపాల్ రావు ,నిక్కు జనార్దన్, గొల్లంగి మోహనరావు, బోర ధనుంజయ్ మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నెయ్యల మన్మధరావు మృతి పార్టీకి తీరని లోటు



**నరసన్నపేట, జనవరి 20, మేజర్ న్యూస్:** సుదీర్ఘకాలంగా భారత కమ్యూనిస్టు పార్టీ లో వివిధ ప్రజా సం ఘాలలో ఏఐఎస్ఎఫ్ జిల్లా రాష్ట్ర నాయ కునిగా, వ్యవసాయ కార్మిక సంఘ నాయ కునిగా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా వివిధ హోదాల్లో పనిచేశారు. ఆయన 1979 లో ఏ ఐ ఎస్ ఎఫ్ నుంచి పార్టీలో సుదీర్ఘ కాలంగా పనిచేశారు. నరసన్నపే ట, కోటబొమ్మాలి మండలాల్లో అనేకమైన భూ పోరాటాలను చేసి తనదైన శైలిలో పార్టీకి ఎనలేని సేవలను అందించిన మన్మధ రావు గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై ఈరోజు ఉదయం తుది స్వాశ ను విడిచారు. ఆయనను నివాళులర్పించేందుకు సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు సనపల నరసింహులు, కొన్న శ్రీనివాసరా వు, సిపిఐ శ్రీకాకుళం పట్టణ సహాయ కార్యదర్శి కొమర భాస్కరరావు, నరసన్నపే ట పార్టీ నాయకులు నెయ్యిల నారాయణరావు, నెయ్యల మధు, లక్కోజి శ్రీను, నిమ్మాడ కృష్ణ ఇతర నాయకులు నివాళులర్పించారు.

## 31లోగా పోలింగ్ కేంద్రాల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**- ఇన్చార్జి కలెక్టర్ ఎం నవీన్**



**శ్రీకాకుళం, జనవరి 20, మేజర్‌న్యూస్:** పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎం.నవీన్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఉదయం ఆయన పలు శాఖల ఉన్నతాధికారులతో కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. పాఠశాలలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో టాయిలెట్లలో మిగులు పనులు పూర్తి చేయాలని, రన్నింగ్ వాటర్ ఉండాలని, వాటికి సంబంధించి సూచిక బోర్డులు ప్రదర్శించాలని అన్నారు. పోలింగ్ కేంద్రంలో కావాల్సిన వెలుతురుకు లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఇంకా 22 పోలింగ్ కేంద్రాల్లో భవనాలకు మరమ్మతులు, 42 చోట్ల మంచి నీరు, 43 చోట్ల విద్యుత్ సంబంధిత పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. దివ్యాంగులు వచ్చేందుకు వీలుగా 360 చోట్ల ర్యాంపులు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. మొత్తంగా 714 పనులు పెండింగ్లో ఉన్నాయని ఈ నెలాఖరు నాటికి వాటిని కచ్చితంగా పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. 15వ ఫైనాన్స్ నిధులను ఇందు కోసం వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో సమగ్ర శిక్ష పిఓ రోణంకి జయప్రకాష్, ఐసిడిఎస్ పిడి బి.శాంతి శ్రీ, డీఈవో కే.వెంకటేశ్వరరావు, మున్సిపల్, పంచాయతీరాజ్, ట్రైబల్ వెల్ఫేర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యువత దూరత్వం ఆలోచించాలి

### -లంచగొండి తనం లేని ప్రభుత్వం, ఉపాధి కల్పన వైసిపి ప్రభుత్వం లోనే సాధ్యం
### - ఆడుదాం ఆంధ్ర మండల క్రీడల బహుమతుల ప్రధానోత్సవం లో ఎమ్మెల్యే బడ్డుకొండ వెల్లడి



**పూసపాటిరేగ, జనవరి 20, మేజర్‌న్యూస్:** రాష్ట్రాన్ని దశ దిశ నిర్దేశించే ఎన్నికలు దగ్గర పడుతున్నాయని, చదువుకున్న యువత అంతా దూరత్వాన్ని ఆలోచన చేయాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రీడా పోటీల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం స్థానిక ఎస్ వి ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల మైదాన ప్రాంగణంలో జరగగా ఆ కార్యక్రమానికి ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డు కొండ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయని అటువంటి కష్టకాలం లోనూ జగన్ ప్రభుత్వం ఏర్ప డ్డాక సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా సచివాలయ సిబ్బంది ఉద్యోగాలను పారదర్శకంగా అందించారని ఈ సందర్భంగా అన్నారు. అంతేకాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందాలన్న ఉద్దేశంతో గ్రామ వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలను అందజేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్నందున దశ దిశ మార్చే ఈ ఎన్నికలు కీలకంగా మారాయని ఈ ఎన్నికలకు యువత ఆలోచించి దూరదృష్టితో పనిచేసే వైసీపీ ప్రభుత్వానికి ఓటు వేస్తేనే రాష్ట్రానికి మరింత మేలు జరుగుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతరం చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రావీణ్యం ఉండాలన్న ఉద్దేశంతోనే గ్రామీణ స్థాయి నుంచి మండల, నియోజక వర్గ జిల్లా స్థాయిలో క్రీడలను నిర్వహించడం జరుగుతుందని అటువం టి ఆలోచ న ఉన్న వ్యక్తి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. అనంతరం క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులను ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు చేతులమీదుగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నియోజకవర్గ పరిశీలకులు అందవరపు సూరిబాబు, వైకాపా మండల కన్వీనర్ ప్రతివాద అప్పలనాయుడు, మహంతి కళ్యాణి, జడ్పిటిసి మహంతి శీతాలక్ష్మి, జే సి ఎస్ మండల కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, జడ్పిటిసి ప్రతినిధి మహంతి జనార్ధన రావు, వైస్ ఎంపీపీలు చంటి రాజు, రమేష్, మస్కార జిల్లా సహకార సంఘం అధ్యక్షులు బర్రి చిన్నప్పన్న ఎంపీడీవో రాధిక, సర్పంచ్ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# హిట్ ఎండ్ రన్ చట్టాన్ని రద్దు చెయ్యాలి

### - లారీ డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా



**గుర్ల, జనవరి 20, మేజర్‌న్యూస్:** హిట్ ఎండ్ రన్ చట్టం - 106 డ్రైవర్ల జీవితాలు నాశనం చేసేలా ఉందని శ్రీ కనకదుర్గ తల్లీ లారీ డ్రైవర్లు మరియు క్లినర్స్ యూనియన్ కార్యదర్శి పతివాడ సోమేశ్ వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన హిట్ ఎండ్ రన్ చట్టం - 106ను వ్యతిరేకిస్తూ గుర్ల మండల కేంద్రం గుర్ల లో శనివారం పలువురు లారీ డ్రైవర్లు పెద్ద ఎత్తున నిరసనలు తెలియజేసారు . ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి తమ సాధక బాధలను తెలుపుతూ ఎస్సై ఎస్. భాస్కర రావు కు వినతిపత్రం అందించారు. అనంతరం డ్రైవర్లంతా గుర్ల పోలీస్ స్టేషన్ నుండి పెట్రోల్ బ్యాంకు వరకూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు డ్రైవర్లు మాట్లాడుతూ ఈ చట్టం డ్రైవర్ల జీవితాలను నాశనం చేసేలా ఉందన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు ఊహించని రీతిలో ఆకస్మికంగా జరుగుతాయన్నారు. అయితే రోడ్డు ప్రమాదాలకు డ్రైవర్ ని బాధ్యుణ్ణి చేసి శిక్షించడం అమానుషమన్నారు. వాస్తవంగా ఎటువంటి ఉద్యోగ అవకాశాలు లేనివారు డ్రైవర్ వృత్తిని చేపట్టడం జరుగుతోందన్నారు. డ్రైవర్ పని చేస్తూ వేతనంగా వచ్చే కొద్దో గొప్పో జీతంతో తమ డ్రైవర్లు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. అలాంటి డ్రైవర్లు అనుకోని సందర్భంలో యాక్సిడెంట్ లు చేస్తే 7 నుండి 10 సంవత్సరాలు పాటు జైలు శిక్ష విధించడంతో పాటు సుమారు. రూ. 7 లక్షలు వరకూ జరిమానా కట్టించడమంటే డ్రైవర్ల పాలిట యమపాశముగా ఉందన్నారు . దీనివల్ల డ్రైవర్ జీవితం పోవడంతోపాటు వారి కుటుంబం అకారణంగా రోడ్డున పడటం జరుగుతోందన్నారు. కావున కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా డ్రైవర్లు జీవితాలు, వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ఈ చట్టాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని కోరారు. హిట్ ఎండ్ రన్ చట్టాన్ని వెనక్కి తీసుకోకుంటే పెద్ద ఎత్తున నిరసనలు తెలియజేస్తామని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా ఉన్న డ్రైవర్ సోదరులంతా ఏకైమై చట్టాన్ని రద్దు చేసేవరకూ పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు బోడసింగి త్రినాధరావు, ఉపాధ్యక్షుడు పతివాడ సత్యన్నారాయణ, కార్యదర్శి పతివాడ సోమేశ్, సభ్యులు వాళ్ళే వాసు,బోడసింగి లక్ష్మణ,రెడ్డి రామారావు,బొంతి రామునాయుడు, బూర్లే, వెంకన్న, రొంగలి సూరిబాబు, కోరాడ సన్యాసిరావు, సత్తారి సూర్య,బోడసింగి ఈశ్వరరావు,సిరిమల్లు ఈశ్వర్రావు,దొంతల రమణ,కోరాడ రమణ,రేగాన అప్పలనాయుడు,యడ్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొంటున్న బొబ్బిలి విద్యార్థులు



**బొబ్బిలి, జనవరి 20, మేజర్‌న్యూస్:** ఈ నెల 20,21,22 వ తారీకులలో, నంద్యాలలో,జరుగుతున్న రాష్ట్రస్థాయి ఉమెన్ తైక్వాండో పోటీలలో బొబ్బిలికి చెందిన చైతన్య స్కూల్ విద్యార్థినిలు రెడ్డి శృతి కీర్తన,రెడ్డి సృజనలు పాల్గొంటున్నట్లు సీనియర్ టైక్వాండో కోచ్ ఎం సుధాకర్ యాదవ్ తెలియజేశారు.అదేవిధంగా, విజయనగ రంలో 13 వ తారీకున జరిగిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొని, బంగారు పతకం సాధించిన, అభ్యుదయ స్కూల్ విద్యార్థి కే వంశీకృష్ణ కూడా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయి పాల్గొంటున్నట్లు కోచ్ సుధాకర్ యాదవ్ తెలియజేశారు. వీరందరినీ బొబ్బిలి డిఎస్పి పి శ్రీధర్,19 వ తారీఖున ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని, మంచి పతకాలు సాధించాలని వీరందరినీ దీవించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పొట్నూరు రాజ్ కిరణ్,సీనియర్ తైక్వాండో కోచ్ ఎం సుధాకర్ యాదవ్, జూనియర్ కోచ్లు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఖాళీ ప్రదేశాలలో ఉన్న చెత్త చెదారాలను తక్షణమే తరలించాలి

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు



**బొబ్బిలి, జనవరి 20, మేజర్‌న్యూస్:** ఖాళీ ప్రదేశాలలో ఉన్న చెత్త చెదారాలను తక్షణమే తరలించాలని సంబంధించిన మున్సిపల్ సిబ్బంది ని మున్సిపల్ కమిషనర్ ఎస్. శ్రీనివాసరావు ఆదేశించారు.ఈ మేరకు శనివారం కమిషనర్ యస్. శ్రీనివాస రావు క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా పర్యావరణ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డ్ శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో బల్లిపేట రోడ్డు, కోరాడ వీధి, పాకి వీధి, తారకరామా కాలనీ మరి యు సాయి నగర్ ఏరియాలలో పర్యటించారు. అనంతరం నాగాసపు వీధిలో కాలువలను పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని కాలువలో పడి ఉన్న చెత్తలను తొలగించాలని ఆదేశించారు. రోడ్లపైన మరియు ఖాళీ స్థలాలలో ఉన్న చెత్తలను వెంటనే ఏరివేయించాలని సంబంధిత వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ వారికి ఆదేశించారు. కుల గణన జరుగుతున్న నేపథ్యంలో వార్డులలో జరుగుతున్న సర్వేను పరిశీలించి పట్టణ పరిధిలో ఉన్న ప్రజలందరూ కులగణన చేయించుకోవాలని తెలియజేసారు.

# కళ్యాణ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**రామభద్రపురం, జనవరి 20, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో భూసాయ వల స గ్రామంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పుష్పాలతో అలంకరణ చేసి పూజా కార్యక్రమం నిర్వహించారు మండల పరిధిలో వివిధ గ్రామాల రామభద్రపురం ముచ్చర్ల వలస పాత రేగ మామిడివలస నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఆలయ పురోహితులు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు ఇచ్చియున్నారు ఆలయ ధర్మకర్త కోరాడ వెంకట్రావు కుమారుడు శ్యాము భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచినీళ్లు సౌకర్యం పులిహార ప్యాకెట్లు సమర్పించారు.

# మండల స్థాయి విజేతలకు 24 నుంచి నియోజకవర్గ స్థాయి పోటీలు




**చీపురుపల్లి, జనవరి 20, మేజర్‌న్యూస్:** మండల స్థాయిలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో గెలుపొందిన వారు 24 నుంచి జరిగే నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొనాలని ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ, ఎంపిడిఓ గిరిజ తెలిపారు. స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం విజేతలతో జరిగిన కార్యక్రమంలో పాల్గొని విజేతల వివరాలు ప్రకటించారు. క్రికెట్ మహిళలు ఆటల పోటీల లో పి. కె. పాలవలస గ్రామ సచివాలయం జట్టును, వాలీబాల్ పురుషుల ఆటల పోటీలలో రామలింగాపురం గ్రామ సచివాలయం జట్టును, కబడ్డీ పురుషుల ఆటల పోటీలలో గొల్లలములగాం గ్రామ సచివాలయం జట్టును, కబడ్డీ మహిళలు ఆటల పోటీలలో మెట్టపల్లి గ్రామ సచివాలయం జట్టును, పురుషులు ఆటల పోటీలలో కర్లాం గ్రామ సచివాలయ జట్టును, మహిళలు ఆటల పోటీలలో చీపురుపల్లి-01 గ్రామ సచివాలయం జట్టును, బ్యాడ్మింటన్ పురుషుల ఆటల పోటీలలో చీపురుపల్లి-04 గ్రామ సచివాలయం జట్టును, బ్యాడ్మింటన్ మహిళలు ఆటల పోటీలలో పెదనడిపల్లి గ్రామ సచివాలయం జట్టును మండల స్థాయి విజేతలుగా ప్రకటించారు. మండల స్థాయిలో విజేతలందరు 24 నుండి 31 వరకు నియోజయవర్గ స్థాయిలో నిర్వహించే ఆటలపోటీల్లో పాల్గొంటారని ఎంపిడిఓ గిరిజ తెలిపారు.

## విజయనగరం

# ఆర్థిక బకాయిలు ను తక్షణమే విడుదల చేయాలి




**బొబ్బిలి, జనవరి 20, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీచర్స్ 1938 సంఘం కార్యకర్తలు సమావేశం చైతన్య విద్యా నికేతన్ సాయి నగర్ లో మండలం శాఖ అధ్యక్షుడు శ్రీ సన్యాసి నాయుడు అధ్యక్షతన శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఎం.సదాశివరావు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు, ఫించను దారులు ఆర్థిక పరమైన బకాయిలు ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు డి. ఈశ్వరరావు మాట్లాడుతూ సిపిఎస్, జిపిఎఫ్ రద్దు చేసి,పాత ఫించన్లు విధానం ను పునరుద్ధరణ చేయాలని కోరారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నాడు ప్రతి పక్ష నాయకుడు గా ఉన్నప్పుడు సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రధాన కార్యదర్శి సిహెచ్ వెంకటరమణ మాట్లాడుతూ జీఓ నెం. 117 వలన విద్యారంగం అస్తవ్యస్తంగా తయారైంది అని తెలిపారు.దీనిని రద్దు చేయాలని కోరారు.ఈ సమావేశం లో రాష్ట్ర కార్యదర్శి లు ఎన్ వి పైడిరాజు, పి.ధనంజయరావు,ఆర్. కృష్ణ, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ఎం. బలరాం నాయుడు మరియు డి . వెంకట నాయుడు,గంట సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లు అడిగే హక్కు వైఎస్ఆర్ సీపీకే ఉంది

### మండల వైయస్ఆర్ పార్టీ అధ్యక్షులు అప్పికొండ




**రామభద్రపురం, జనవరి 20, మేజర్‌న్యూస్:** ఓట్లు అడిగే హక్కు వైయస్సార్ పార్టీ నాయకులకే ఉందని మండల పార్టీ అధ్యక్షులుఅప్పికొండ లక్ష్మునాయడు అన్నారు మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి పక్క రాష్ట్రాల్లో అక్కడ అమలు చేస్తున్నారని ఆయన అన్నారు నవరత్నాలపేరట ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆయన అన్నారు అమ్మ ఒడి ప్రతి సంవత్సరం 15000 రూపాయలు తల్లులు ఎకౌంట్లోజమ చేస్తున్నారనిగవర్నమెంట్ స్కూల్లో ప్రైవేటు స్కూల్ కంటే దీటుగా అభివృద్ధి చేశారనిఅన్నారు ఆసరా పథకం ద్వారా ప్రతి మహిళకు 18 750 రూపాయలు ఎకౌంట్లో వేస్తున్నారని దళారు వ్యవస్థ పూర్తిగా నిర్మూలమైందని ఆయన అన్నారు రైతు భరోసాద్వారా ప్రతిరైతు కు సంవత్సరానికి 13500 ఎకౌంట్లో జమ చేస్తున్నారని ఆయన అన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి తెలుగుదేశం జనసేన నాయకులు ఓర్వలేక మోస పూర్తి వాగ్దానాలు చేస్తున్నారని ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని ఆయనఅన్నారు తెలుగుదేశం పరిపాలనలో జన్మభూమి కమిటీ లు పెట్టి నాయకులు అభివృద్ధిని చెందారు తప్ప పేద ప్రజలుకు ఏమి చేయలేదని ఆయన అన్నారు వచ్చే సార్వత్రిక ఎన్నికలులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీభారీ మెజార్టీతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవుతారని ఆయన దీ మా వ్యక్తం చేశారు.

## పార్వతీపురం

# జిల్లాలో 'అభిలాష' అందుబాటులోకి వచ్చింది

### - ఆసక్తి చూపుతున్న నిరుద్యోగ యువత, విద్యార్థులు
### - ప్రయత్నం ఫలిస్తే ఎంతోమంది భవితకు బంగారు బాట



**పార్వతీపురం, జనవరి 20, మేజర్‌న్యూస్:** మన్యం జిల్లాలో అభిలాష కార్యక్రమం అంకురార్పణ జరిగింది. జిల్లా నలుమూలలోని 97 సచివాలయాల్లో అభిలాష గ్రంథాలయాలు వెలిసాయి. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శ్రీ విష్ణు చరణ్ నేతృత్వంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ దిశా నిర్దేశం మేరకు అమల్లోకి వచ్చిన అభిలాష గ్రంథాలయాలు నిరుద్యోగ యువతకు విద్యార్థులకు ఆకట్టుకుంటున్నా యి. ప్రతి గ్రంథాలయంలో 66 రకాల కాంపిటేటివ్ నాలెడ్జ్ ఇంజనీరింగ్ ఐఐటి మెడికల్ నాలుగో తరగతి ఉద్యోగుల నుండి సివిల్స్ ఉద్యోగాలు వరకు పోటీ పరీక్షలకు పనికి వచ్చే పుస్తకాల సమ్మిళితంతో గ్రంథాలయాలు రూపుదిద్దుకోవ డంతో యువతకు ఆకర్షిస్తున్నాయి అనడంలో సందేహం లేదు. జిల్లా వ్యాప్తంగా 12804 పైబడి పుస్తకాలు గ్రంథాలయాల్లో ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా వీరఘట్ట, కురుపాం, జి ఎల్ పురం, మక్కువ, సాలూరు తదితర అన్ని సచివాలయాల్లో కూడా అభిలాష కార్యక్రమం అందుబాటులోకి వచ్చింది. వీటితోపాటు విద్యార్థులు యువత నుండి మరే రకమైన పుస్తకాల అవసరాన్ని అభ్యర్థనలు వస్తే వాటి కనుగు ణంగా మరిన్ని రకాల పుస్తకాలను అందుబాటులో తెచ్చుకుని ఎందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది. వీటితోపాటు దాతలు ఉత్సాహవంతులైన విద్యా వేత్తలు, రాజకీయ విశ్లేషకులు పెద్దలు ఎవరైనా పుస్తక రూపేనా గ్రంథాలయాలకు సమకూర్చే ఆలోచన ఉంటే వాటిని సేకరించుకునేందుకు ప్రత్యేక యంత్రాంగం అందుబాటులోకి తేవడం ద్వారా మరిన్ని అవకాశాలు యువతకు దక్కే పరిస్థితి ఉందని చెప్పొచ్చు. లైబ్రరీ లోనే కాకుండా ఇంటి వద్ద కూడా పుస్తక పఠనం జరిపేందుకు వారి యొక్క ఆధార్ కార్డులను వలంటీర్ల ద్వారా పొందుపరిచి పుస్తకాలను ఇంటికి తీసుకెళ్లే వెసలపాటను అధికారులు కల్పించడంతో విద్యార్థులు చదువుకు మరింత అవకాశాన్ని కల్పించడం జరిగినట్లు పలువురు పేర్కొంటున్నారు పోటీ పరీక్ష ఏదైనా మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా పోటీ తత్వాన్ని కనబరిచేందుకు లైబ్రరీలు ఎంతగానో ఉపయోగకరిస్తాయని పలువురు పేర్కొనడం గమనార్హం ఏది ఏమైనా అధికారుల ఆలోచన కార్యరూపం దాల్చి మంచి ఫలితాలను ఇవ్వాలని అదే క్రమంలో విద్యార్థుల భవిత మెరుగుపడాలని ఆశిద్దాం.

# నేడే వైఎస్ ఆర్ సిపి అత్యవసర సమావేశం రాజన్న దొర



**సాలూరు, జనవరి 20, మేజర్ న్యూస్:** వైఎస్ ఆర్ సి పి సాలూరు నియోజక వర్గ అత్యవసర సమావేశం ఆదివారం మధ్యాహ్నం సీతారామ కళ్యాణ మండపం లో జరుగుతుందని డిప్యూటీ సీఎం పి రాజన్న దొర తెలిపారు తన నివాస గృహములో శనివారం సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 25న భీమిలి వైయస్సార్ సిపి ముఖ్యమైన నాయకులతో సమావేశం జరుగుతుందని ఆ సమావేశానికి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి హాజరవుతున్నారని అన్నారు సాలూరు నియోజకవర్గ వై ఎస్ ఆర్ సి పి జడ్పిటిసిలు ఎంపీపీలు ఎంపీటీసీలు సర్పంచులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గృహ సారధులు అంతమంది సమావేశానికి సకాలంలో హాజరుకావాలని రాజన్న కోరారు.

# తప్పిపోయిన పిల్లల ఆచూకీ కోసం చర్యలు చేపట్టాలి




**పార్వతీపురం, జనవరి 20, మేజర్‌న్యూస్:** తప్పిపోయిన పిల్లల ఆచూకీ కోసం చర్యలు చేపట్టాలని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్ దామోదర రావు అన్నారు. పార్వతీపురం మండల న్యాయ సేవా కమిటి ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో పోలీసు అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పిపోయిన, ఆచూకీ తెలియని పిల్లలు, మహిళలపై ప్రత్యేక దృష్టి సారించి విచారణ పక్కాగా చేయాలని అన్నారు. మహిళలను వివిధ మార్గాల్లో నమ్మించి మోసం చేస్తున్న సంఘటనలు జరుగుతున్నాయని వాటిపై నిఘా ఉండాలని ఆయన సూచించారు. దేశ విదేశాలకు అక్రమ రవాణా వంటి అంశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. సైబర్ క్రైమ్ లు జరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కల్పించడం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ రమేష్, శిక్షణ డిఎస్పీ ఎం డి అజీజ్, సబ్ ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణం సుఖమయ జీవితం

### - రహదారి భద్రత ఆవశ్యకరం
### - మాస ఉత్సవాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**పార్వతీపురం, జనవరి 20, మేజర్‌న్యూస్:** సురక్షిత ప్రయాణం సుఖమయ జీవితం వేగం కాదు ముఖ్యం గమ్యం చేరుకో నేస్తం ప్రమాదాలు చెప్పి రావు అప్రమత్తతే అవశ్యం అన్న సూక్తులు వినటానికే కాదు పాటించడానికి కూడా అందంగా ఉంటాయని రహదారులపై రక్తాలు చిందించకుండా ఆరోగ్యకరమైన ప్రయాణాలు సుఖశాంతులను కలిగిస్తాయని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఉద్ఘాటించారు. శనివారం ఉదయం కలెక్టర్ సమావేశ మందిరంలో రహదారి భద్రత మాసోత్సవాలను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు చెప్పి రావని అందుకే వాటిని యాక్సిడెంట్లు అని పిలుస్తుంటారని గుర్తు చేశారు రోడ్లపై ఏ ఒక్కరు అప్రమత్తంగా లేకపోయినా ప్రమాదాలు సంభవించి ఆయా కుటుంబాలు చిత్రమవుతాయని అన్నారు డ్రైవింగ్ చేసే వేళ అప్రమత్తంగా ఉండాలని హేమల పాటు వహిస్తే భారీ మూల్యం చెల్లించుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని సెకండ్ టైం లో చూపించిన నిర్లక్ష్యం కొన్ని సందర్భాలలో జీవిత కాలానికి చరమగీతం పాడుతుందని తెలిపారు. అందుకు రహదారి భద్రత మాస ఉత్సవాలు ప్రతి ఏడాది చేపట్టి డ్రైవర్లకు మరింత అవగాహన కలిగే విధంగా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని గుర్తు చేశారు. జిల్లా రవాణా అధికారి సి మల్లికార్జున్రెడ్డి మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ నుండి ఫిబ్రవరి 19వ తేదీ వరకు భద్రత మహోత్సవాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా నెల రోజులు పాటు వివిధ అంశాలపై విభిన్న రకాల కార్యక్రమాలను ప్రజల అవగాహన నిమిత్తం చేపట్టడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా ఈనెల 22వ తేదీన పాలకొండ పార్వతీపురం సాలూరు ప్రాంతాల గుర్తించి రహదారి భద్రతపై శిక్షణా కార్యక్రమం, 23,24 తేదీలలో రహదారులపై బ్లాక్ స్పాట్ల మీద చర్చ గోష్టి, 25,27 తెదిలలో పాలకొండ సాలూరు ప్రాంత ప్రజా ప్రతినిధులు వలంటీర్లతో భద్రత అవగాహన కార్యక్రమాలు 29న పార్వతీపురానికి చెందిన డ్రైవర్లకు ఆరోగ్య నేత్ర పరీక్షలు 30,31తేదీల్లో జిల్లాలోని విద్యాసంస్థల నిర్వాహకులు డ్రైవర్లు సరుకు రవాణా డ్రైవర్లు డ్రైవింగ్ పై అవగాహన కార్యక్రమాలు, ఫిబ్రవరి 1న ట్రాఫిక్ రూల్స్ డ్రంక్ అండ్ డ్రైవ్ సెల్ఫోన్ వాడకంతో డ్రైవింగ్ తదితర ఇబ్బందికర అంశాలపై పూర్తి అవగాహన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. చివరగా ఫిబ్రవరి 19వ తేదీన పార్వతీపురంలో ముగింపు కార్యక్రమం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం శశికుమార్, పరిపాలన అధికారి జి సీతారాం, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎం రమేష్ కుమార్, జి సత్యనారాయణ, ఏ వరప్రసాద్, బి కాశీరాం నాయక్, వైద్యాధికారి పి నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించాలి



**పార్వతీపురం, జనవరి 20, మేజర్‌న్యూస్:** పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు విధిగా ముందుగా సందర్శించాలని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు సాలూరు నియోజక వర్గం ఓటరు నమోదు అధికారి సి విష్ణు చరణ్ అన్నారు. ఎన్నికల నిర్వహణపై శనివారం ఐటిడిఎ గిరిమిత్ర సమావేశ మందిరంలో సంబంధిత తహశీల్దార్లు, సెక్టార్ అధికారులు, పోలీస్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల అధికారులు విధిగా పోలింగ్ కేంద్రాలు సందర్శించాలని, అచ్చట మౌళిక సదుపాయాలు తనిఖీ చేయాలని ఆయన ఆదేశించారు. కనీస వసతులైన తాగు నీరు, విద్యుత్, ర్యాంప్, మరుగుదొడ్లు తదితర వసతులు ఉండాలని అన్నారు. విద్యా శాఖ సంబంధిత పనులు చేపడుతుందని, సమన్వయం చేయాలని ఆయన సూచించారు. సెక్టార్ అధికారులు రూటు పట్ల స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని ఆయన చెప్పారు.

# ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు పాటించాలి

### రోడ్డు భద్రతా మాసోత్సవాల ప్రారంభంలో జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్

### ఆర్కే బీచ్ కాళీమాత ఆలయం వద్ద నుంచి కొనసాగిన హెల్మెట్ బైక్ ర్యాలీ

**విశాఖపట్నం, జనవరి 20, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు తప్పక పాటించిరోడ్డు ప్రమాదాల నివారణకు తమ వంతు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల ప్రారంభంలో భాగంగా శనివారం ఉదయం ఆర్కే బీచ్ లోని కాళీమాత ఆలయం నుంచి హెల్మెట్ బైక్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ క్రమంలో మాసోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను కూడా






ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించాలని, రహదారి భద్రతా నియమాలు పాటించాలని, తద్వారా ప్రమాదాల నివారణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రమాదాలపై, భద్రతా నియమావళిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న మాసోత్సవాలు సత్ఫలితాలను ఇస్తాయని విశ్వసిస్తున్నానని పేర్కొన్నారు. రోజు రోజుకూ రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న దృష్ట్యా ప్రమాదాలను నియంత్రించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అధిక వేగం వల్ల ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని అందరూ జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. ప్రమాదాల నివారణకు ఇలాంటి వేదికలు ఎంతో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.రవాణా శాఖ జాయింట్ కమిషనర్ డా. వడ్డి సుందర్ మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, కచ్చితంగా క్రమశిక్షణ పాటించాలని సూచించారు. సీటు బెల్టు, హెల్మెట్ ధరించడం ప్రతి ఒక్కరి విధి కావాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని పేర్కొన్నారు. ఉప రవాణా అధికారి రాజారత్నం మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ ద్వారా ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించగలిగామని గుర్తు చేశారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రయాణంలో మొబైల్ వాడకం, మద్యపానం, అతి వేగం వల్ల అధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో వ్యవహరించాలని కోరారుకార్యక్రమంలో భాగంగా రవాణా శాఖ జాయింట్ కమిషనర్, ఉప రవాణా అధికార్లతో కలిసి జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ హెల్మెట్ బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించటంతో పాటు మాసోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.కార్యక్రమంలో ట్రాఫిక్ ఏడీసీపీ శ్రీనివాస రావు, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, రోడ్డు భద్రతా కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు



# నేడు ఉచిత వైద్య శిబిరం

ఆరిలోవ, జనవరి 20, మేజర్ న్యూస్ : జీవీఎంసీ 12వ వార్డు పెదగదిలి జంక్షన్ వద్ద జిమ్ సర్ ఆసుపత్రి, గీతం దంత వైద్య ఆసుపత్రి సౌజన్యంతో ఎన్.టి.ఆర్. సేవా సమితి, ఎం.వి.వి.ఎస్. మూర్తి ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నేడు ఉదయం 9 గంటల నుంచి 3 గంటల వరకు 12 వార్డ్, పెదగదిలి జంక్షన్ వద్ద నిర్వహిస్తున్నట్లు 12వ వార్డు టిడిపి ఇన్చార్జ్ ఒమ్మి అప్పలరాజు తెలిపారు. రక్తపోటు, మధుమేహం, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు, మహిళా, శిశు ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు, దంత పరీక్షలు, ఈసీజీ వంటి ఉచితంగా నిర్వహిస్తారని ఈ వైద్య సేవను ప్రజలందరూ సద్వినియోగపరుచుకోవాలని కోరారు.

# తానా అధ్యక్షుడిగా నరేన్ కొడాలి



**విశాఖపట్నం, జనవరి 20, మేజర్‌న్యూస్:**తానా తదుపరి అధ్యక్షుడిగా నరేన్ కొడాలి ఎన్నికయ్యారు. జనవరి 18న ప్రకటించిన ఫలితాల ప్రకారం అన్ని జాతీయ పదవులను నరేన్ టీమ్ చేజిక్కించుకుంది. అనూహ్య మలుపులతో రెండేళ్లపాటు కొనసాగిన 'తానా' ఎన్నికలు ఎట్టకేలకు ముగిశాయి. ఉత్కంఠగా సాగిన తానా ఎన్నికల్లో నరేన్ కొడాలి టీమ్ ఘన విజయం సాధించింది. తదుపరి తానా అధ్యక్షుడిగా వర్జీనియాకు చెందిన నరేన్ కొడాలి గెలుపొందారు. సుమారు మూడు వల ఓట్ల ఆధిక్యంతో సతీష్ వేమూరిపై నరేన్ కొడాలి ఘన విజయం సాధించారు. బోర్డు డైరెక్టర్లుగా లావు శ్రీనివాస్, రవి పొట్లూరి, మల్లి వేమన గెలుపొందారు. సెక్రటరీగా రాజా కసుకుర్తి, కోశాధికారిగా భరత్ మద్దినేని, జాయింట్ సెక్రెటరీగా వెంకట్ కోగంటి, జాయింట్ కోశాధికారిగా సునీల్ పాంత్రా ఎన్నికయ్యారు.గత రెండేళ్లుగా ఒడుదొడుకుల నేపథ్యంలో ఒకసారి ఎన్నికలు రద్దయిన సంగతి తెలిసిందే. తాజా ఎన్నికలతో పూర్తిస్థాయిలో కార్యవర్గం ఏర్పడింది.

**కొత్త టీమ్ కు అంజయ్య చౌదరి లావు అభినందనలు ...**

ప్రతిష్ఠాత్మక తానా ఎన్నికల్లో ఘన విజయం సాధించిన "నరేన్ కొడాలి" టీంకు తానా తాజా మాజీ అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు శుభాకాంక్షలు తెలిపారు. నరేన్ కొడాలి టీంకు మద్దతు తెలుపవలసినదిగా చేసిన అభ్యర్ధనను మన్నించిన అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు..సహృద్భావ వాతావరణంలో సామరస్యపూర్వకంగా జరిగిన ఈ ఎన్నికల్లోగెలిచిన వారు,పోటీ చేసిన వారు అందరం ఇక ముందు కూడా ఎప్పటి లాగే కలిసి మెలసి తానా ని అత్యున్నత శిఖరాన నిల్పుకునే విధంగా వ్యవహరిస్తూ "మన కోసం తానా.. తానా కోసం మనం" అని నినదిస్తూ విశ్వంలోని తెలుగు వారందరికీ సహాయపడే విధంగా ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు.

**విశాఖతో విడదీయరాని బంధం.....**

తానా అధ్యక్షుడిగా ఎన్నికైన నరేన్ కొడాలికి విశాఖతో విడదీయరాని బంధం వుంది.నరేన్ తండ్రి బాబూ రావు కొడాలి ఆంధ్రా యూనివర్సిటీ లో కంప్యూటర్ సైన్సు హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ గా పనిచేసి రిటైర్ అయ్యారు.నరేన్ కొడాలి విశాఖలోని టింపనీ స్కూల్లోనూ ,వెంకోజీపాలెం లోని విప్స్ కాలేజీ లో చదువుకున్నారు.తానా అధ్యక్షుడిగా నరేన్ కొడాలి గెలిచిన విషయం తెలుసుకొన్న బంధువులు ,స్నేహితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు



ఏపీ ఎంఎస్ఎంఈ డీసీ ఛైర్మన్, విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం విశాఖ డెయిరీలో వున్న ఆయన ఛాంబర్‌లో పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం మాజీ ఛైర్మన్, దక్షిణ నియోజకవర్గం వైసీపీ మండల(36, 38. 39 వార్డుల) అధ్యక్షురాలు కొల్లి సింహాచలం. చిత్రంలో ఆడారి ఆనంద్‌కుమార్ సోదరి రమాకుమారి, శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మాజీ సభ్యులు ధనలత తదితరులున్నారు.
(మేజర్‌న్యూస్-విశాఖపట్నం)

# తూర్పు కనుమలలో గిరిజన సాంస్కృతిక యాత్ర



**విశాఖపట్నం, జనవరి 20, మేజర్‌న్యూస్:**తూర్పు కనుమలలోని గిరిజనుల సంస్కృతి , సంప్రదాయాలు, వారసత్వ సంపదను ప్రపంచానికి తెలియజేసేందుకు జనవరి 25 వీ తేదీ నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకు గిరిజన సంస్కృతిక యాత్ర ను నిర్వహిస్తున్నట్టు వనవాసి కళ్యాణ ఆశ్రమం యాత్ర ప్రముఖ్ ఉబ్బేటి నాగేశ్వరావు చెప్పారు. విజయనగరం కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంతో కలిసి ఆంధ్రప్రదేశ్ వనవాసీ కళ్యాణ ఆశ్రమం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని శనివారం విశాఖలో అన్నారు . యాత్ర సహ ప్రముఖ్ వలురౌతు మోహన్ రావు, వనవాసీ కళ్యాణ్ ఆశ్రమం ఆంధ్ర ప్రదేశ్ సంఘటన కార్యదర్శి విద్యాధర మహంతో, వనవాసి నగర ప్రముఖ్ అద్దేపల్లి ఈశ్వర్ లతో కలిసి ఆయన యాత్ర పోస్టర్ ను విడుదల చేశారు. ఎంతో ఉన్నతమైన గిరిజన జీవన శైలి ,సంస్కృతి సాటి ప్రపంచానికి ఆదర్శం అని, ఎన్నో అంశాలను గిరిజన నుంచి సాటి సమాజం నేర్చుకుంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గిరిజన సంస్కృతి ద్వారానే తూర్పు కనుమలు సుసంపన్నం అయ్యాయని అన్నారు. గిరిజన సంప్రదాయాలు సంస్కృతి ,కళలు వంటివి అంతరించిపోకుండా భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని ఆ లక్ష్యంతోనే ఈ యాత్రను చేపట్టామని వివరించారు. గిరిజనుల సాంప్రదాయక పరిజ్ఞానాన్ని వెలికితీసి దేశాభివృద్ధికి ఉపయోగపడేలా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గిరిజన ఆచార సంప్రదాయాలు ,సంస్కృతి హక్కులకు కూడా ప్రమాదం పొంచి ఉందని వీటిని రక్షించాల్సిన అవసరాన్ని ఈ యాత్ర గుర్తు చేస్తున్నదని అన్నారు.జనవరి 25వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు జైపూర్ లో ప్రారంభమయ్యే ఈ యాత్ర కోరాపుట్ ,పెద్దబయలు, అరకు లోయ, హుకుంపేట, పాడేరు మినుములూరు, వంట్లమామిడి కోనం, ఎస్.కోట ,విజయనగరం అనందపురం ,సింహాచలం మీదుగా నాలుగో తేదీన విశాఖ చేరుకుంటుందని చెప్పారు. ఫిబ్రవరి 4వ తేదీ సాయంత్రం మూడు గంటలకు ఆంధ్రా విశ్వవిద్యాలయం కన్వెన్షన్ హాలులో ముగింపు సభ జరుగుతుందని చెప్పారు . గిరిజనుల మూలికా వైద్యం ,గీతం ,సాహిత్యం ,నాట్యం విలువిద్య , కొండలు ఎక్కటం, చెట్లు ఎక్కడం వంటివాటిని సాటి సమాజానికి నేర్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గిరిజనులు ప్రకృతి ఆరాధకులని పర్యావరణ పరిరక్షణకు పాటుపడి జీవన వైవిధ్యాన్ని కాపాడారని గుర్తు చేశారు. ఒడిస్సా లోని నందపురం, జయపూర్ లను పాలించిన గిరిజన రాజులు ఆంధ్ర విశ్వవిద్యాలయం స్థాపనలో, విశాఖ అభివృద్ధిలో కీలకపాత్ర వహించారని ఆ విషయాలను కూడా యాత్ర బహిరంగ పరుస్తుందని చెప్పారు. తూర్పు కనుమల గిరిజనుల వైభవాన్ని, సాహసాన్ని ఈ యాత్ర చాటిచెప్పనుందని అన్నారు.

# సీజనల్ వ్యాధులపై జీవీఎంసీ కమిషనర్ సమీక్ష



విశాఖపట్నం, జనవరి 20, మేజర్‌న్యూస్:దోమల వృద్దిని అరికట్టేందుకు, సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ జివిఎంసి ప్రజారోగ్య అధికారులను ఆదేశిం చారు. శనివారం అయిన తన ఛాంబర్లో జివిఎంసి ప్రజారోగ్య అధికారులు, జిల్లా మలేరియా అధికారితో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ మాట్లాడుతూ గత సంవత్సరంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు, దోమల వృద్ధిని అరికట్టుటకు చేపట్టిన చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నగరంలో ఇటీవల పారిశుద్ధ్య కార్మికుల సమ్మె కారణంగా దోమలు ఎక్కువగా వృద్ధి చెంది డెంగ్యూ వ్యాదులు ప్రభలే అవకాశం ఉన్నందున వాటి నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. నగరంలో గత మూడు సంవత్సరాలకంటే ఈ సంవత్సరం డెంగ్యూ వ్యాదులు తగ్గుముఖం పట్టాయని తెలిపారు. నగరంలో 2021-22 సంవత్సరంలో 53 డెంగ్యూ కేసులు నమోదు కాగా, 2022-23 సంవత్సరంలో 56 డెంగ్యూ కేసులు, 2023-24 సంవత్సరంగాను ఇప్పటివరకు 26 డెంగ్యూ కేసులు మాత్రమే నమోదయ్యాయని, ఈ ఏడాది ప్రజలలో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టినందున డెంగ్యూ వ్యాధి కేసులు తగ్గాయని తెలిపారు. జివిఎంసి పరిధిలో 726 మంది మలేరియా సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని, అందులో 200 మంది కార్మికులను ఏఎల్ఓ యాక్టివిటీ, స్ప్రేయింగ్, ఫాగింగ్ వంటి కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నామన్నారు. అదనంగా తాత్కాలిక పద్దతిపై డెంగ్యూ వ్యాధుల నిర్మూలన కొరకు 399 మంది మలేరియా సిబ్బందిని తీసుకోవడం జరిగినదన్నారు. డెంగ్యూ కారణమయ్యే దోమలు వృద్ధి చెందకుండా అన్ని వార్డులలో ఆయిల్ బాల్స్ స్ప్రేయింగ్, ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నగరంలో గల ప్రతి వార్డులో వారానికి ఒకసారి స్ప్రేయింగ్, ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టాలని, వార్డు వాలంటీర్లు, ఎఎన్ఎంలు, మలేరియా సిబ్బంది ద్వారా వారానికి ఒకసారి ప్రతి ఇంటిని సందర్శించి దోమల వృద్ధిని అరికట్టుటకు, సీజనల్ వ్యాధుల నిర్మూలనకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దోమల నిర్మూలన కార్యక్రమాలు చేపట్టినప్పుడు తప్పని సరిగా సంబందిత వార్డు కార్పొరేటర్లకు తెలియపరచి, ప్రజలకు కల్పించవలసిన కార్యక్రమాలలో వారిని భాగస్వాములను చేయాలని అధికారులకు కమీషనర్ సూచించారు. దోమల వృద్దిని అరికట్టుటకు నగరంలో ఉన్న చెరువులు, నీటి గుంటలలో 20 లక్షల గంభూసియ చేపలను విడుదలకు కేటాయించగా ఇప్పటికే 15 లక్షల గంభూసియ చేపలను విడుదల చేయడం జరిగిందని, మరో 5 లక్షలు గంభూసియ చేపలు విడుదల చేస్తామని కమీషనర్ తెలిపారు.అలాగే ప్రతి ఒక్కరూ దోమల వృద్ధిని అరికట్టుటకు ప్రతి ఇంటిలో వాటర్ ట్యాంకులపై మూతలు ఏర్పాటు చేయాలని, ప్రతి శుక్రవారం విధిగా తమ ఇండ్లలో ఉన్న నీటి నిల్వలను ఖాళీ చేసి, ఆరబెట్టి తాజాగా నింపుకోవాలన్నారు. ప్రతి ఇంటి పరిసరాలలో ఖాళీ సీసాలు, కొబ్బరి బొండాలు, ఫ్రిడ్జ్ వెనుక భాగంలో ట్రేలలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలని, సెప్టిక్ ట్యాంకుల యొక్క పైపులకు మెస్ లను ఏర్పాటు చేయాలని, కిటికీలకు దోమ తెరలు ఏర్పాటు చేసుకోవాలని, నిర్మాణంలో ఉన్న భవనాలు ఖాళీ ప్రదేశాలలో వ్యర్ధాలు లేకుండా చూడాలని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. మలేరియా సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు నివాసితులు దోమల నిర్మూలనకు వారికి సహకరించి వారి సూచనలను తీసుకోవాలని ప్రజలకు కమీషనర్ విజ్ఞప్తి చేశారు. అపార్ట్మెంట్లు, కమ్యూనిటీ గార్డెన్స్ నందు మలేరియా సిబ్బంది ఇండ్లలోకి అనుమతించనందున వారు డెంగ్యూ కారణమైన లార్వాను గుర్తించేందుకు ఆటంకం ఏర్పడుతుందని జిల్లా మలేరియా అధికారి తులసి కమీషనర్ కు తెలియజేయగా కమీషనర్ స్పందిస్తూ, అందుకు నివాసితులు మలేరియా సిబ్బందిని దోమల వృద్దిని అరికట్టే చర్యలు చేపట్టుటకు నివాసితులు మలేరియా సిబ్బందిని ఇండ్లలోకి అనుమతించేలా నివాసిత సంక్షేమ సంఘ సభ్యులకు తెలియపరచి వారిని భాగస్వామ్యం చేయాలని కమీషనర్ అధికారులకు తెలిపారు.ఈ సమీక్షలో అదనపు కమీషనర్ డాక్టర్ వి.సన్యాసి రావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, బయాలజిస్ట్ సాంభమూర్తి, మలేరియా ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



ఏయూ వీసీగా రెండో పర్యాయం బాధ్యతలు స్వీకరించిన ప్రసాద్‌రెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం మాజీ ఛైర్మన్, దక్షిణ నియోజకవర్గం వైసీపీ మండల(36, 38. 39 వార్డుల) అధ్యక్షురాలు కొల్లి సింహాచలం.
(మేజర్‌న్యూస్-విశాఖపట్నం)

# సాంకేతికత సహకారంతో రైతులకు మెరుగైన సేవలు

### అధికారులకు సూచించిన జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్

**విశాఖపట్నం, జనవరి 20, మేజర్‌న్యూస్:** ఆధునిక సాంకేతిక సహకారంతో రైతులకు మెరుగైన సేవలందించాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ పేర్కొన్నారు. జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాల రైతులకు సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ సూచించారు. శనివారం సాయంత్రం తన ఛాంబర్లో జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి, ధాన్యం కొనుగోలు సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అనుసరించాల్సిన పద్ధతులపై పలు మార్గదర్శకాలు జారీ చేశారు. రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచేందుకు అధికారులు కృషి చేయాలని హితవు పలికారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సవ్యంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని 10 ప్రొక్యూర్ సెంటర్లలో ఆరు వేల టన్నులకు గాను 4,280 టన్నులు ప్రొక్యూర్ చేసినట్లు గుర్తు చేశారు. ఫిబ్రవరి రెండో వారంలోగా లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఫిబ్రవరి 15 లోగా రబీలో వేసిన పంటను మొత్తం ఈ క్రాప్ బుకింగ్ చేయాలన్నారు. అర్హత కలిగిన వారికి పంట రుణాలు రెన్యువల్ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. విత్తనాలు, ఎరువులు ఆర్బీకే లలో నిత్యం అందుబాటులో ఉంచాలని సూచించారు. వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్



డిపిఏ ప్రసాద రాజు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అప్పలస్వామి, మండల, గ్రామ స్థాయిలో చర్చించిన విషయాలు జాయింట్ కలెక్టర్ కు చెప్పారు. పశు సంవర్ధక, ఉద్యానవన, పట్టు పరిశ్రమ ఇతర అనుబంధ శాఖలు పౌరసరఫరాల శాఖ అధికారులు ఆయా శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పథకాలను గురించి వివరించారు. సమావేశంలో పశు సంవర్ధక శాఖ జేడీ రామకృష్ణ , అసిస్టెంట్ ఎల్.డి.ఎం. రమణ బాబు, పౌర సరఫరాల కార్పొరేషన్ డీఎం రోజారాణి , ఉద్యానవన శాఖ అధికారి మన్మధరావు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయండి

### పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన - కె.కె రాజు



**అక్కయ్యపాలెం, జనవరి 20, మేజర్‌న్యూస్:** గౌరవ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఈనెల 25న భీమిలి నియోజకవర్గంలో జరగనున్న భారీ బహిరంగ సభను ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని విశాఖ ఉత్తరం నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె రాజు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ మేరకు శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గంలో గల కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు,డైరెక్టర్లు మరియు ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మండల పార్టీ అధ్యక్షులు కటుమూరి సతీష్,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,సాడి పద్మారెడ్డి,సారిపిల్లి గోవింద్,ఆళ్ల లీలావతి,కె.వి.యన్ శశికళ,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,వార్డు అధ్యక్షులు పైడి రమణ,నీలి రవి,కె.పి రత్నాకర్, మండల కన్వీనర్లు బులుసు జగదీశ్,కర్రి మురళి క్రిష్ణ రెడ్డి,వసంతల అప్పారావు,డైరెక్టర్లు నూకరాజు, యన్. రవికుమార్,రాయుడు శ్రీను,పాండవ శ్రీను,ఐ.రవికుమార్,సీనియర్ నాయకులు గురువాజి,బొడ్డేటి కిరణ్,బల్లా శ్రీనివాస్,సానబోయిన సురేష్,ఆళ్ల గోపి,కె.చిన్న,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ లైట్ల వెలుగులో అంగన్వాడీల నిరసన



**భీమునిపట్నం, జనవరి 20, మేజర్ న్యూస్ :** సెల్ ఫోన్ లైట్ల వెలుగులో ఎంతో పట్టుదల తో అంగన్వాడీ వర్కర్లు, సహాయకులు స్థానిక ఐ.సి. డి.సి. ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. శని వారం ఉదయం 9 నుంచి రాత్రి 7 గంటల వరకు నిరసన కార్యక్రమం నిర్వహించారుఐ.సి.డి.ఎస్. భవనం ముందుభాగంలో కనీసం విద్యుత్ లైట్ లేకపోవడం ఒకింత ఆశ్చర్యానికి గురి చేస్తుందని చెప్పక తప్పదు. ఈ నేపథ్యంలో తప్పని సరి పరిస్థితుల్లో సెల్ ఫోన్ లైట్ల వెలుగులో నిరసన తెలిపారు.

# పని ప్రదేశాల్లో మహిళలకు అండగా నిలవాలి

### స్నేహపూర్వక వాతావరణంలో పని చేసేలా పటిష్ట చర్యలు తీసుకోవాలి

### జిల్లా అధికారులకు సూచించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్

### పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం - 2013పై జిల్లా కోర్టులో అవగాహన సదస్సు




**విశాఖపట్టణం, జనవరి 20, మేజర్‌న్యూస్:** పని చేసే ప్రదేశాల్లో మహిళలకు అన్ని విధాలుగా అండగా నిలవాలని, ఆహ్లాదకర, స్నేహపూర్వక వాతావరణంలో విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ సూచించారు. మహిళలను కుటుంబ సభ్యుల్లా చూసుకోవాలని, వారి హక్కులకు ఎట్టి పరిస్థితుల్లోనే భంగం కలిగించేలా ఎవరూ వ్యవహరించరాదని హితవు పలికారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం - 2013పై స్థానిక జిల్లా కోర్టు నూతన భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు జరిగింది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ మాట్లాడుతూ చట్టం తాలూక ఉద్దేశాలను, మహిళలకు కల్పించిన రక్షణ చర్యలను వివరించారు. చట్టం గురించి అధికారులందరూ క్షుణ్ణంగా తెలుసుకోవాలని, పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ఆయా కార్యాలయాల పరిధిలో అవగాహన సదస్సులు నిర్వహించి మహిళలపై వేధింపుల నిరోధక చట్టం గురించి విస్తృత అవగాహన కల్పించాలని చెప్పారు. మాటల ద్వారా గానీ, చేష్టల ద్వారా గానీ, ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ మహిళలపై వేధింపు చర్యలకు పాల్పడరాదని అలాంటి సంఘటనలు జరిగినప్పుడు జిల్లా అధికారులు చట్టంలో పేర్కొన్న నిబంధనలను, నియమావళిని పాటించాలని సూచించారు. ఈ క్రమంలో ఆయనతో పాటు కార్యక్రమంలో భాగస్వామ్యమైన పలువురు న్యాయ నిపుణులు పలు అంశాలపై వారి అభిప్రాయాలను, అనుభవాలను అవగాహన సదస్సులో పంచుకున్నారు.సదస్సులో విశాఖపట్టణం మెట్రో పాలిటిన్ సెషన్స్ జడ్జి ఎస్. శ్రీదేవి, విశాఖపట్టం కోర్టు రెండో అదనపు జడ్జి ఎం. వెంకటరమణ, ఇతర అదనపు న్యాయమూర్తులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎం.వి. శేషమ్మ, ఇతర సీనియర్ సివిల్ జడ్జిలు, పలువురు మేజిస్ట్రేట్లు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, ప్రయివేటు సంస్థల ప్రతినిధులు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, న్యాయవాదులు, కోర్టు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# టోల్గేట్,వద్ద డ్రైవర్లు ధర్నా

**ఆనందపురం జనవరి 20 మేజర్ న్యూస్** డ్రైవర్ల పై పార్లమెంటులో ప్రవేశపెట్టిన 106(2) జీవోను రద్దుచేసేవరకు పోరాటాలు ఆగవని లారీ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శి, సూర్యనారాయణ , అప్పారావు లు పేర్కొన్నారుశనివారం తర్లువాడ లారీ చెక్ పోస్ట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో వారు మట్లాడుతూ పొట్ట కూటి కోసం డ్రైవర్లు వృ త్తిని చేపట్టి ఎన్నో కష్టమైన పనులను చేపడుతూ జీవనోపాధి పొందుతున్నామన్నారు. ప్రమాదవసత్తు సంభవించిన సంఘటనలకు డ్రైవర్ను బదులు చేస్తూ కఠిన చర్యలు తీసుకోవడం సరికాదన్నారు రోడ్డు ప్రమాదాలు సంభవిస్తే డ్రైవర్లకు పది సంవత్సరాల జైలు శిక్ష తో పాటు 7 లక్షల రూపాయల అపరాధ రుసుమును వేయడం సరికాదు అన్నారు డ్రైవర్ల సమస్యలను పరిష్కరించే



వరకు తమ పోరాటం ఆగదన్నారుఈ కార్యక్రమంలో జయహో రథసారథి డ్రైవర్‌క్లీనర్ల యూనియన్ రాష్ట్ర ప్రతినిధులుఆర్ ముత్యాల నాయుడు, వి సంతోష్, కే ప్రసాద్ వి.అప్పలరాజు, జి శ్రీనుజనరల్ సెక్రెటరీ అప్పారావు,మధురవాడ లారీ డ్రైవర్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఈగల కిరణ్, సెక్రటరీ చిన్నారావు లారీ డ్రైవర్ యూనియన్ ప్రతినిధులు బంటుబిల్లి పైడి నాయుడు, చందక శ్రీను,కిలాని శ్రీను, బంటుబిల్లి రాము తదితర పాల్గొన్నారు.